ఆర్టీసి బస్సు బోల్తా : ఏడుగురికి గాయాలు

చిల్లకూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త
మండల పరిధిలోని మోమిడి, వరగలి గ్రామాల మార్గం మధ్యలో గురువారం వాకాడు డిపోకు చెందిన ఆర్టీసి బస్సు బోల్తా పడింది. స్థానికుల సమాచారం మేరకు వాకాడు డిపోకు చెందిన ఆర్టిసి బస్సు నెల్లూరు నుండి ముత్తుకూరు మీదుగా కోటికి 34 మంది ప్రయాణికులతో వస్తున్న క్రమంలో మోమిడి గ్రామ సమీపంలోకి వచ్చేసరికి ఎదురుగా ఆటో రావడంతో ఆటోను తప్పించే క్రమంలో ఆర్టిసి బస్సు ఎడమవైపుకు రావడంతో అదుపుతప్పి పంట పొలాల్లోకి వెళ్లి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఎం. అంకమ్మ తలకు తీవ్ర గాయాలయ్యాయి. మిగిలిన ప్రవళిక, వెంకటమ్మ, చిన్నమ్మ, రాధ, అవినాభి, మున్నాకు స్వల్పగాయాలు కావడం జరిగింది. గాయపడిన వారిని సింహపురి పరిశ్రమల అంబులెన్స్‌లో చికిత్స నిమిత్తం వరగలి ప్రాంతీయ వైద్యశాలకు తరలించి చికిత్స అందించారు.

రాజీవ్‌నగర్‌లో మరోసారి విచారణ మొదలు

57 బృందాలు నియామకం

శ్రీకాళహస్తి,ఆగస్టు 29 ప్రభాతవార్త
శ్రీకాళహస్తి రెవెన్యూ శాఖ రాజీవ్ నగర్ అక్రమణల భాగోతం తేల్చటానికి నిర్ణయించింది. శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి ఆదేశాలతో ఆర్‌డిఓ రవిశంకర్‌రెడ్డి శ్రీకాళహస్తి తహశీల్దార్‌గా కొత్తగా బాధ్యతలు స్వీకరించిన లక్ష్మీనారాయణకు విచారణకు ఆదేశించారు. ఆయన ఇక్కడ వాస్తవ పరిస్థితిపై దృష్టి సారించారు. 57 ప్రత్యేక బృందాలను నియమించారు. వారు రాజీవ్‌నగర్‌లో ఇంటింటికి వెళ్ళి కాపురం ఎవరు ఉన్నారు? పట్టా ఎవరి పేరు మీద ఉందనే అంశాన్ని నిగ్గుతేల్చటానికి సర్వే ప్రారంభించ నున్నారు. అయితే పెన్షన్ల పంపిణి ఉండటంతో సోమవారం నుంచి సర్వే జరుగుతుందని తహశీల్దార్‌లక్ష్మీనారాయణ వివరించారు. గతంలో కొందరు కౌన్సిలర్ల సారధ్యంలో సాగిన బాగోతం, చర్చనీయాంశంగా మారింది. 'రాజీవ్‌నగర్' లో బినామి బోగస్ పట్టాలు రద్దు చేసినట్లు తమ రికార్డుల్లో రెవెన్యూశాఖ భద్రపరచుకున్నారు.కానీ ఆ విషయం పట్టా పొందిన వారికి తెలియదు.అయితే తమ స్థలం ఉందని వెళ్ళిన వారికి అక్కడ మల్టి స్టోరేజ్ భవనాలు దర్శనమిస్తుండటంతో ఖంగు తింటున్నారు.ఇది దళారులు,కొందరు రెవెన్యూ అధికారులకు వరంగా మారింది. సామాన్యుల చట్టాలు దళారులకు చుట్టాలుగా మారుతున్నాయి'. నిజమైన లబ్దిదారులకు న్యాయం చేయాలని ఎంఎల్‌ఏ సూచించారు.

పేదల వెసులుబాట్లు:దళారులకు వరాలు:

శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రం.ఇక్కడి పేదలకోసం రూపకల్పన చేసిన పథకాలు కొందరు అధికారులు బ్రోకర్లుకు వరంగా మారింది.ఏళ్ళు గడుస్తున్నా ఈ సమస్యకు పరిష్కారం కుదరటం లేదు. 2004-2009లో జారి చేసిన పట్టాల భాగోతం సాగింది. నిరుపేదల పేరుతో వేలాది ఇంటిని నివేశన స్థల పట్టాలు కొందరు ప్రజా ప్రతినిధుల ముసుగు కప్పుకున్న వారు బినామిలుగా సర్దుకున్నారు.వాటిని సుమారు పదిహేను సంవత్సరాలుగా విచ్చల విడిగా అమ్ముకుంటున్నా రెవెన్యూశాఖలో చలనం లేదు. ఎప్పటికప్పుడు విచారణలు,పరిశీలనలు, నివేదికలతోనే సరిపుచ్చుకుంటున్నారు. 2016లో జరిగిన విచారణలో 2932 పట్టాలు బోగస్ అని ఉన్నతాధికారుల కమిటి తేల్చినా చర్యలు లేదంటే ఇందులో ఎవరి హస్తం ఎంత ఉందో అని చర్చించుకుంటున్నారు.

క్షేత్ర స్థాయిలో విచారణ:

శ్రీకాళహస్తి రాజీవ్‌నగర్‌లో చర్చనీయాంశంగా మారిన అక్రమ ఆక్రమణలపై ప్రస్తుత శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి నిగ్గుతేల్చటానికి నిర్ణయించుకున్నారు. వాస్తవాలు జనాలకుచెప్పాలని భావించి క్షేత్ర స్థాయిలో వాస్తవాలను గుర్తించాలని రెవెన్యూశాఖకు సూచించారు. దాంతో ప్రత్యేక సర్వే జరుగుతుంది. మరి ఇందులో పట్టాలు పొందిన వారు ఎవరు? ప్రస్తుతం ఎవరి చేతుల్లో ఉందనే అంశం నిగ్గుతేలుతుందని భావిస్తున్నారు.

ఆర్ఎంపీ వైద్యశాలలపై జిల్లా వైద్యశాఖ దాడులు..

ఏడు క్లీనిక్‌లకు నోటీసులు జారీ

గంగవరం,ఆగస్టు 29, ప్రభాతవార్త : పలమనేరు పట్టణంలోని ఆర్ఎంపీ వైద్యశాలలను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ బృందం తనిఖీలు నిర్వహించారు.నకిలీ వైద్యశాలను రెండవ రోజు తనిఖీలు చేసి అనుమతులు లేని వైద్యశాలకు, అనుభవం లేని నకిలీ వైద్యులకు జిల్లా వ్యాధి నిరోదక అధికారి హనుమంతురావు నోటీసులు జారీ చేశారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ బృందం గురువారం పలమనేరు పట్టణంలోని పలుచోట్ల ఆకస్మిక దాడులు నిర్వహించడంతో కొందరు డూప్లికేట్ డాక్టర్లు పత్తాలేకుండా పోయారు.ఈ సందర్భంగా జిల్లా వ్యాది నిరోదక అధికారి మట్లాడుతూ ఢీ ఫార్మసీ వైద్యుడు రాణాప్రతాప్ నిర్లక్ష్యంగా కారణంగా ఈ నెల 26న ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న తేజశ్రీ(17) అనే విద్యార్థిని మృతి చెందడంపై పత్రికల్లో వచ్చిన కథనాలపై జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్,జిల్లా వైద్యాధికారిణి ప్రభావతిదేవి ఆదేశాల మేరకు జిల్లా వ్యాధి నిరోదక అధికారి హనుమంతురావు మాస్ మీడియా ఆఫీసర్ జయరామ్,కాకతోపు అర్బన్ ప్రాథమిక వైద్యాధికారి నిరంజన్‌లతో పాటు తమ వైద్య సిబ్బందితో కలిసి పలమనేరు పట్టణంలో ఆర్ఎంపీ వైద్యులు దిల్షాద్,రెహానా,కూర్మాయి మణి, రామచంద్ర, అన్నపూర్ణలు నిర్వహిస్తున్న వైద్యశాలలను తనిఖీ చేసి నోటీసులు జారీ చేశారు.

చదువుతో పాటు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలి

తిరుపతి క్రీడ, ఆగస్టు 29, ప్రభాతవార్త
విద్యార్థి దశ నుండే చదువుతో పాటు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని, దైనందిన జీవితంలో ప్రతి ఒక్కరూ క్రీడలు, వ్యాయామం ఒక భాగంగా అలవర్చుకోవాలని తద్వారా శారీరక, మానసిక దృఢత్వంతో ఆరోగ్యకరమైన సమాజం ఏర్పాటు అవుతుందని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ పిలుపునిచ్చారు. గురువారం హాకీ లెజెండ్ మేజర్ ధ్యాన చంద్ జయంతి పురస్కరించుకుని దేశ వ్యాప్తంగా జాతీయ క్రీడల దినోత్సవం 2024 నిర్వహణ నేపథ్యంలో స్థానిక శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ బాలాజీ కాలనీ నుండి మహతి ఆడిటోరియం వరకు నిర్వహించిన ర్యాలీలో పాల్గొని జెండా ఊపి జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హాకీ లెజెండ్ మేజర్ ధ్యాన చంద్ జయంతి పురస్కరించుకుని దేశ వ్యాప్తంగా జాతీయ క్రీడల దినోత్సవం 2024ను నిర్వహించుకోవడం జరుగఉతఉందని భారత హాకీ లెజజెండ్ ధ్యాన్ చంద్ గొప్ప హాకీ ప్లేయర్ అని, మన దేశానికి స్వాతంత్యం వచ్చినప్పటి నుండి జరిగిన ఒలింపిక్స్ క్రీడలలో వారి స్ఫూర్తితో 8 గోల్డ్ మెడల్స్ సాధించడం ఒక ఎనలేని ఘనత అని తెలిపారు. ఈ నెల 26 నుండి పలు క్రీడల పోటీలు, ఇతర పోటీలు కళాశాలల్లో, పాఠశాలల్లో నిర్వహించి క్రీడలను ప్రోత్సహించే దిశగా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ మధ్య కాలంలో ప్రజలు, యువత వారి దైనందిన జీవితంలో ఉంటున్న వర్క్ డ్రెస్ వలన, మానసిక ఒత్తిడి వలన, సెల్ ఫోన్, సోషల్ మీడియా వంటి వాటి మితిమీరి వాడకం తదితరాల వలన, క్రీడల పట్ల ఆసక్తి సమయం కేటాయించడం, శారీరక వ్యాయామం తగ్గిందని తద్వారా చిన్న వయసు నుండే బిపిలు, డయాబెటిస్ వంటి పలు వ్యాధుల భారిన పడుతున్నారని తెలిపారు. ముందుగా ధ్యాన్ చంద్ చిత్రపటానికి కలెక్టర్ పూల మాల వేసి, అందరితో క్రీడలపై ప్రతిజ్ఞ చేయించారు. స్పోర్ట్స్ స్టేడియం నందు క్రికెట్, స్విమ్మింగ్, స్కేటింగ్, బ్యాడ్మింటన్ కోర్టు వంటి పలు వాటిని కలెక్టర్ డిఎస్‌డిఓతో కలిసి పరిశీలించి పలువురు క్రీడాకారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కుమారి దండు పూజ ఇంటర్నేషనల్ షటిల్ ప్లేయర్, 73వ నేషనల్ గేమ్స్ గోవా నందు మిక్స్డ్ డబుల్స్ పోటీలో గోల్డ్ మెడల్ గ్రహితను కలెక్టర్ అభినందించారు. జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి సయ్యద్ సాహెబ్, జిల్లా విద్యా శాఖ అధికారి శేఖర్, జిల్లా ఒలంపిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రవీణ్, ప్రొఫెసర్ శివశంకర్ రెడ్డి డైరెక్టర్ ఎస్వియు, జయచంద్ర డైరెక్టర్, ఎస్వి వెటర్నరీ యూనివర్శిటీ, జిల్లా మాస్టర్ అసోసియేషన్ ప్రెసిడెంట్, సెక్రటరీ, ఎన్సిసి అధికారులు, వివిధ పాఠశాలల, కళాశాలల విద్యార్థిని విద్యార్థులు, ఎన్సిసి, సీనియర్ సిటిజన్లు పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.

కుప్పంలో ప్రజలనుంచి వినతులు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్

కాణిపాకం బ్రహోత్సవాలకు సీఎంకు ఆహ్వానం

కాణిపాకం, ఆగస్టు 29 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి బ్రహ్మోత్సవాలకు సీఎం చంద్రబాబును ఆహ్వానిస్తూ గురువారం దేవస్థానం తరపున ఆహ్వానపత్రాలను అందజేశారు. దేవస్థానంలో సెప్టెంబర్ 7 నుండి 27 వరకు స్వామివారి బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి. అమరావతిలోని సచివాలయంలో పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ మురళీ మోహన్, దేవాదాయశాఖ కమీషనర్ సత్యనారాయణ, కాణిపాకం ఆలయ ఈఓ కె.వాణిలు స్థానిక టీడీపీ నాయకులతో కలసి చంద్రబాబును కలసి బ్రహ్మోత్సవాలకు సీఎంను ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రాలను అందజేశారు.

కుప్పం రెస్కో అక్రమాలపై నెలలోపు విచారణ పూర్తి

- సహకార శాఖ అదనపు రిజిస్ట్రార్ శ్రీలక్ష్మి

- విచారణకు హాజరైన సిఎం చంద్రబాబు వ్యక్తిగత కార్యదర్శి మనోహర్ !!

కుప్పం, ఆగస్టు 29 ప్రభాతవార్త కుప్పం గ్రామీణ విద్యుత్ సహకార సంస్థ (రెస్కో) పరిధిలో చోటు చేసుకున్న అవకతవకలపై నెలరోజుల్లోపు విచారణ పూర్తి చేస్తామని సహకార శాఖ అదనపు రిజిస్ట్రార్ శ్రీలక్ష్మి పేర్కొన్నారు. గురువారం కుప్పం రెస్కో కార్యాలయంలో ఆమె మలిదశ విచారణ నిర్వహించారు. ఈసందర్భంగా సంస్థ ఉద్యోగులను విడివిడిగా పిలిపించి రెస్కోపై వచ్చిన ఫిర్యాదుల గురించి ప్రశ్నించారు. రెస్కోలో చోటు చేసుకున్న అవకతవకలపై ఫిర్యాదు చేసిన సిఎం చంద్రబాబు నాయుడు వ్యక్తిగత కార్యదర్శి మనోహర్ సైతం విచారణకు హాజరయ్యారు. పలు అంశాలపై ఆయన పూర్తి సమాచారం అందించినట్లు తెలిసింది. రెస్కోలో దాదాపు పదికోట్ల రూపాయల మేర కొన్ని అంశాల్లో క్విడ్ ప్రోకో జరిగిందని అందుకు తగిన వివరాలు ఆయన వెల్లడించినట్లు సమాచారం. అనంతరం అదనపు రిజిస్ట్రార్ శ్రీలక్ష్మి విలేకరులతో మాట్లాడారు. రెస్కో పరిధిలో జరిగిన అవకతవకలకు సంబంధించి ముప్పై అంశాలపై సమగ్ర విచారణ చేపట్టినట్లు తెలిపారు. విచారణ ఓ కొలిక్కి వచ్చిందని మరో నెలలోపు పూర్తి చేసి నివేదికను కమీషనరుకు అందజేయడం జరుగుతుందన్నారు. కుప్పం రెస్కో కార్యాలయంలో 11 ఇంక్రిమెంట్లు, పదోన్నతులు పొందిన ఉద్యోగిపై పూర్తిస్థాయిలో విచారణ చేస్తామని ఈ అంశం తన దృష్టికి వచ్చిందన్నారు. కుప్పం రెస్కోకు సంబంధించి విద్యుత్ కొనుగోళ్ల బకాయిలు దాదాపు 500కోట్ల రూపాయల మేర ఉండే విషయంగా ఆమె స్పందించారు. అది ప్రభుత్వం తీసుకునే నిర్ణయంపై ఆధారపడి ఉంటుందన్నారు. 2021నుంచి ఎపిఇఆర్‌సి అనుమతులు రెస్కోకు లభించలేదన్నారు.రెస్కోలో అక్రమ పద్ధతుల్లో ఉద్యోగాలు పొందిన 115 మందికి ఇదివరకే నోటీసులు అందించారన్నారు. త్వరలోనే దీనిపై నివేదికను కమీషనరుకు అందిస్తామని చెప్పారు. అనకాపల్లి, చీపురుపల్లి రెస్కోలు నష్టాల్లో నడవడంతో ట్రాన్స్‌కోలో విలీనం చేసినట్లు ఆమె తెలిపారు. ఇప్పటికే రెస్కోలో జరిగిన వ్యవహారాలపై తనకు కూడా ఓ అంచనా వచ్చినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో రెస్కో ఎండి సోమశేఖర్, డిఇ మదన్ మోహన్ పాల్గొన్నారు.

స్మార్ట్ సిటీ అభివృద్ధి పనులు వేగవంతం చేయండి

తిరుపతి నగరంలో సిసి కెమెరాలను త్వరగా ఏర్పాటు చేయాలి

స్మార్ట్ సిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్పి సుబ్బరాయుడు

తిరుపతి కార్పొరేషన్, ఆగస్టు 29, ప్రభాతవార్త
స్మార్ట్ సిటీ నిధులతో తిరుపతి నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులు మరింత వేగంగా పూర్తి చేయించాలని స్మార్ట్ సిటీచైర్మన్, జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ అన్నారు. గురువారం మున్సిపల్ కార్పొరేషన్ కాన్ఫరెన్స్ హాల్‌లో స్మార్ట్ సిటీ ఎండి నగర పాలక సంస్థ కమిషనర్ ఎన్. మౌర్య అధ్యక్షతన స్మార్ట్ సిటీ 35వ బోర్డు మీటింగ్ నిర్వహించారు. స్మార్ట్ సిటీ నిధులతో నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులను మౌర్య వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్మార్ట్ సిటీ నిధులతో నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులు మరింత వేగంగా పూర్తి చేయాలని అన్నారు. 70 శాతం పూర్తి అయిన పనులను నిధుల వివరాలను ప్రభుత్వంకు తెలియజేయాలని అన్నారు. నగరంలో సిసి కెమెరాల ఏర్పాట్లుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. నగరంలో నిర్మిస్తున్న సిటీ ఆపరేషన్ సెంటర్ భవనం నిర్మాణం పనులకు నిధులు విడుదల చేసి త్వరగా పూర్తి చేయించాలని అధికారులను ఆదేశించారు. ఎస్పి మాట్లాడుతూ నిత్యం భక్తులు రద్దీతో ఉండే ఆధ్యాత్మిక కేంద్రమైన తిరుపతిలో యాత్రికులు ప్రజల భద్రత దృష్ట్యా సిసి కెమెరాలను త్వరితగతిన ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, జిఎం చంద్రమౌళి, మున్సిపల్ ఇంజినీర్ చంద్రశేఖర్, ఏఎస్పి నాగభూషణ రావు, డిఎస్పిలు వెంకట నారాయణ, రామకృష్ణ ఆచారి, ఏఇకాం ప్రతినిధి బాలాజీ, ఎస్మార్ట్ సిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యాదమరి జడ్పీ హైస్కూల్ ప్లస్‌కు

స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీ ఇన్ స్పోర్ట్స్ అవార్డు

యాదమరి, ఆగస్టు 29 ప్రభాతవార్త:

యాదమరి జడ్పీ హైస్కూల్ ప్లస్‌కు ఈ ఏడాది స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీ ఇన్ స్పోర్ట్స్ అవార్డు దక్కించు కుంది. ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు ఈ అవార్డును హెడ్మాస్టర్ గిరిరాజా, వ్యాయామ ఉపాధ్యాయులు రవి, హరికృష్ణలకు అందజేశారు. పాఠశాల నుండి జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ప్రాతినిధ్యం వహించుట, రాష్ట్ర, జిల్లా స్థాయిలో వివిధ క్రీడాంశాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరచినందుకు ఈ అవార్డు దక్కిందని హెడ్మాస్టర్ గిరిరాజా పేర్కొన్నారు. యాదమరి జడ్పీ ఉన్నత పాఠశాల అవార్డు సాధించడంపైజిల్లావిద్యాశాఖఅధికారిదేవరాజుహెడ్మాస్టర్‌గిరిరాజా, వ్యాయామ ఉపాధ్యాయులను అభినందించారు.

ఘనంగా తెలుగుభాష దినోత్సవం.

కుప్పం రూరల్ ఆగష్టు29 ప్రభాతవార్త :

మున్సిపల్ పరిధిలోని సామగుట్టపల్లి యుపిస్కూల్ తెలుగుభాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం ధీనధయాల్, తెలుగుపాధ్యాయులు గాలి సురేష్‌బాబు మాట్లాడుతూ తెలుగు సరళతరం చేసిన గిడుగు రామూర్తి సేవలను కొనియాడారు. తెలుగుభాషను కాపాడుకోవాల్సిన బాధ్యత తెలుగుప్రజలపై ఉందన్నారు. అనంతరం విద్యార్థులకు పోటీలునిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో సౌజన్య, విజయనిర్మల, గాయత్రి, శాంత, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తెలుగు భాషా, క్రీడా దినోత్సవం

పాకాల, ఆగస్టు 29, ప్రభాతవార్త

స్థానిక మండల కేంద్రం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం జరిగిన కార్యక్రమంలో భాగంగా గిడుగు వెంకటరామమూర్తి జయంతి సందర్భంగా వారి సేవలు ఎనలేనివని గుర్తు చేసుకున్నారు. జాతీయ క్రీడా దినోత్సవం భాగంగా విద్యార్థులందరూ క్రీడలపై ఆసక్తి పరచి ఉత్తమ ప్రతిభ చూపాలని అలాగే తేనెకంటే తీయనిది మన కన్న తల్లి వంటిది తెలుగు భాష, భాషా గౌరవాన్ని ప్రాధాన్యతను విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ రఫీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గత నెలలో జరిగిన క్రీడల పోటీల్లో ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం జరిగింది. ముఖ్య అతిథిగా పాతగుంట ప్రభాకర్ పాల్గొన్నారు. పాఠశాల ఉపాధ్యాయులకు విద్యార్థులు అందరికీ తెలుగు భాషా దినోత్సవం జాతీయ క్రీడా దినోత్సవం శుభాకాంక్షలు ప్రభాకర్ తెలియజేశారు.

తెలుగుభాషా పరిరక్షణ అందరిబాధ్యత

– మదర్‌థెరిసా కరస్పాండెంట్ రవీంద్రబాబు.

పెద్దపంజాణి ఆగష్టు29 ప్రభాతవార్త :

తెలుగుభాషా పరిరక్షణ తెలుగుప్రజల అందరిబాధ్యత అని స్థానిక మదర్‌థెరిసా పాఠశాల కరస్పాండెంట్ ఎం.రవీంద్రబాబు పేర్కొన్నారు. గురువారం పాఠశాలలో తెలుగుభాషా దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ మాతృభాషను గౌరవిస్తూ మాతృభాషకు తగిన గుర్తింపు ఇవ్వాలని పేర్కొన్నారు. ఇళ్ళలో సైతం తల్లిదండ్రులు పిల్లలతో మాతృబాషలో మాట్లాడటం అలవాటు చేయాలని సూచించారు. విదేశిభాష మోజుపై అలావాటుపడి కన్నతల్లిలాంటి భాష తెలుగును మరచిపోరాదని ఆయన సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు వివిధ రకాల కవులవేషధారణ ధరించి అలరించారు. అదేవిధంగా తెలుగుభాషలో వక్తృత్వపోటీలను నిర్వహించి ఉత్తమప్రతిభచూపిన విద్యార్థులకు బహుమతులను అందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ డేవిడ్, ఉపాధ్యాయినిఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నిరుపేదలకోసమే ఎన్టీఆర్ సంజీవని ఆరోగ్యకేంద్రం

– ఎమ్మెల్సీ, సమన్వయ కమిటీ చైర్మన్ డా॥కంచెర్ల శ్రీకాంత్.

కుప్పం ఆగష్టు29 ప్రభాతవార్త :

కుప్పం నియోజకవర్గంలోని నిరుపేదల ఆరోగ్యంకోసమే సిఎం చంద్రబాబు నాయుడు సతీమణి ఎన్టీఆర్ మేనిజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరమ్మ కుప్పంలో ఎన్టీఆర్ సంజీవిని వైద్యకేంద్రాన్ని ప్రారంభించారని ఎమ్మెల్సీ, సమన్వయ కమిటీ చైర్మన్ డా॥కంచెర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. స్థానిక సంజీవిని ఆరోగ్యకేంద్రలో మెదటి వార్శికోత్సవాన్ని ఘనంగానిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌కటచేసి సిబ్బందికి వైద్యులకు పంచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గంలో సంజీవని ఆరోగ్యకేంతో పాటు గ్రామాల్లో పేదలకు ఇళ్ళవద్దనే వైద్య సేవలు అందించేందుకు మెబైల్ క్లీనిక్‌వ్యాన్‌లను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంజీవని ఉచితారోగ్య కేంద్రంలో ఇప్పటివరకూ 26290మందికి ఉచితవైద్య పరీక్షలు నిర్వహించి 64.76లక్షల విలువచేసే ఉచితమందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. అదేవిధంగా ఎన్టీఆర్

ఘనంగా హీరో నాగార్జున పుట్టిన రోజు వేడుకలు

తిరుపతి హెల్త్, ఆగస్టు 29, ప్రభాతవార్త

తిరుపతి అనంత వీధి సర్కిల్‌లో గల ఓ కార్యాలయంలో అక్కినేని నాగార్జున యువత అధ్యక్షులు ఆర్కాట్ కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్స్ పంచి పెట్టారు. ఈ సందర్భంగా అక్కినేని నాగార్జున యువత అధ్యక్షులు ఆర్కాట్ కృష్ణప్రసాద్ మాట్లాడుతూ యువసామ్రాట్, కింగ్ అక్కినేని నాగార్జున సినీ రంగంలో ఎన్నో విభిన్నమైన పాత్రలు చేసారని అందులో అన్నమయ్య, రామదాసు, శిరిడి సాయి లాంటి చిత్రాలు ఆదర్శం అని పేర్కొన్నారు. సినీ రంగంలో కొత్తవారిని ప్రోత్సహించేవారిని, అంతేకాక ఎంతో మంది విద్యార్థులకు ఉచితంగా చదువులు చెప్పిస్తున్నట్లు తెలిపారు. నాగార్జున కుటుంబం ఆ దేవదేవుడు కలియుగ దైవం వెంకటేశ్వరునికి కృప ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అక్కినేని నాగార్జున యువత అధ్యక్షులు ఆర్కాట్ కృష్ణ ప్రసాద్, గోపినాథ్, వెంకట్, బెల్లంకొండ సురేష్, యలమూరి గిరిధర్ రెడ్డి, భాస్కర్, వేషతదితరులు పాల్గొన్నారు.

మహిళను మోసం చేసిన సుధాకర్‌ను సమాజం నుంచి బహిష్కరించాలి

టిడిపి నేత ఊట్ల సురేంద్ర నాయుడు

తిరుపతి హెల్త్, ఆగస్టు 29, ప్రభాతవార్త

ముంబై హీరోయిన్ కాదంబరి జట్మలానిని ప్రేమ పేరుతో వంచించి, అనుభవించి గత వైసిపి ప్రభుత్వ పాలనలో ఆమె కుటుంబ సభ్యుల మొత్తాన్ని హింసించి, నిజాలను బయటకు చెబితే వారిని హతమారుస్తామని భయటపెట్టిన కుక్కల సుధాకర్‌ని సమాజం నుండి వెలివేయాలని తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ అధికారి ప్రతినిధి ఊట్ల సురేందర్ నాయుడు డిమాండ్ చేసారు. తిరుపతి ప్రెస్ క్లబ్‌లో గురువారం మీడియా ముందు టిడిపి నాయకులు విశ్వనాథం, రాజారామ్, ధనుంజయ్, గౌస్ భాషా, జనసేన నాయకుడు సాయి తదితరులతో కలిసి ఊట్ల సురేందర్ నాయుడు మాట్లాడుతూ వైసిపి పాలనలో ఏపీ సలహాదారులు, ఐపిఎస్ అధికారులు పోలీసు యంత్రాంగం ఈ పిచ్చి కుక్క సుధాకర్‌కు సహకరించి హీరోయిన్ కుటుంబాన్ని నిలువునా ముంచారని ఆరోపించారు. వైసిపి పాలనలో బాధింపబడ్డ కుటుంబాలు, రాష్ట్ర కూటమి ప్రభుత్వానికి ఫిర్యాదు చేస్తే వారికి న్యాయం చేస్తారని కొనియాడారు. ఈ పిచ్చి కుక్కల సుధాకర్‌కు కఠిన శిక్ష విధించాలన్నారు. అప్పుడే మరోకరు ఇలాంటి ఘటనలకు పాల్పడరని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రజా ప్రభుత్వంలో రాష్ట్రం సుభిక్షంగా తులతూగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

బాలికల గురుకుల పాఠశాలకు అవసరమైన మౌళిక వసతులు

– ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు హామీ

చిత్తూరు, ఆగస్టు 29 ప్రభాతవార్త:

చిత్తూరు నగరం ఎస్టేట్‌లో వున్న బాలికల గురుకుల పాఠశాలలో మౌళిక వసతులు కల్పించడానికి ఎంపీ దగ్గుపాళ్ళ ప్రసాదరావు సిద్ధం అయ్యారు. గురుకుల పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన బాస్కెట్ బాల్ స్టేడియంను గురువారం ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు పరిశీలించి అనంతరం కొద్దిసేపు గురుకుల పాఠశాల విద్యార్థులకు ఆడుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలోని మౌళిక వసతులపై ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు ఆరా తీశారు. దీంతో ఉపాధ్యాయులు పాఠశాలలో ప్రహరిగోడతో పాటు మరుగుదొడ్లు, ఇతర మౌళిక వసతులు కల్పించాలని కోరారు. దీనిపై స్పందించిన ఎంపీ సత్వరం ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలని, ప్రతిపాదనలు అందిన వెంటనే నిధులు సమకూర్చడం జరుగుతుందని హామీ ఇచ్చిన తన ఉదారతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో బాస్కెట్ బాల్ అసోసియేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరులో 3న జాబ్‌మేళా

చిత్తూరు, ఆగస్టు 29 ప్రభాతవార్త:

రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్, సీడప్, డిఆర్‌డిఎలు సంయుక్తంగా చిత్తూరు ప్రభుత్వ ఐటిఐలో సెప్టెంబర్ 3వ తేదీ మంగళవారం జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి ఎం.గుణశేఖర్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాకు జాన్సన్ లిఫ్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్, డైకిన్ ఎయిర్ కండీషనింగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, కెఎల్ గ్రూప్, ఆమెజాన్, ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, రిలియన్స్ డిజిటల్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీల ప్రతినిధులు హాజరు కానున్నారన్నారు. అభ్యర్థులు కనీస విద్యార్థమ టెన్త్, ఇంటర్మీడియేట్, ఐటిఐ, డిగ్రీ పాస్, ఫెయిల్ అయి 18–35 సంవత్సరాల మధ్య వయస్సు కల్గిన స్త్రీ పురుషులు ఈ జాబ్ మేళాలో పాల్గొనడానికి అర్హులన్నారు. వివరాలకు 91609 40479, 99635 61755 నెంబర్లను సంప్రదించాలని ఆయన కోరారు.

చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

మంత్రి మండిపల్లిని కలసిన ఎస్కేఆర్

చౌడేపల్లి, ఆగస్టు 29 ప్రభాతవార్త

రాష్ట్ర రవాణాశాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిని సనాతనధర్మ పరిరక్షణా అవార్డుగ్రహీత ఎస్.వెంకట్రమణారెడ్డి కలిశారు. అమరావతనిలోని తేదేపా క్యాంపు కార్యాలయంలో మంత్రి మండిపల్లిని కలసి తమ 4యేళ్ళ బోయకొండ ఛైర్మన్‌గా కొండపై జరిగిన అభివృద్ధినిగురించి వివరించినట్లు ఎస్కేఆర్ తెలిపారు. ఎ.కొత్తకోట వద్ద సొంత నిధులతో చేపట్టిన ఆలయాలు, కళ్యాణ మండపాలను, పుంగనూరు నియోజకవర్గంలో దేవాలయాల అభివృద్ధికి తాను చేసిన సేవలను డెమో చూపించి వివరించానన్నారు. బోయకొండ, అగస్తీశ్వరస్వామి ఆలయాల అభివృద్ధికి కట్టుబడి ఉంటానని తెలపగా ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. సోమల సురేష్ తదితర్లులు మంత్రి మండపల్లిని కలసినవారిలో వున్నారు.

రాజనాబండ హుండీ ఆదాయం రూ. 1.99లక్షలు

చౌడేపల్లి, ఆగస్టు 29 ప్రభాతవార్త

ప్రమాణాలకు పేరుగాంచిన రాజనాలబండకు హుండీ ద్వారా రూ. 1,99,920లు ఆదాయం సమకూరినట్లు టిటిడి ఎఇఓ మనికృష్ణారెడ్డి తెలిపారు. రాజనాబండ ప్రసన్న ఆంజనేయస్వామి, శ్రీలక్ష్మీనరసింహ స్వామిలకు ఈనెల 31, సెప్టెంబర్ 1న తిరుణాళ్ళను నిర్వహిస్తున్నామనీ, ఈ మేరకు ఏర్పాట్లు పూర్తి చేశామని ఆయన వివరించారు. హుండీ లెక్కింపులో పరకామ ని సిబ్బంది పాల్గొన్నారు.

తవణంపల్లెలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

తవణంపల్లె, ఆగస్టు 29 ప్రభాతవార్త:

తెలుగు వ్యవహారిక భాషా పితామహుడు గిడుగు వెంకట రామ్మూర్తి జయంతి సందర్భంగా మండల కేంద్ర తవణంపల్లె జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం తెలుగు భాషా దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. అలాగే విశ్వవిఖ్యాత హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవంను కూడా నిర్వహించారు ఈసందర్భంగా పాఠశాల ఆవరణలో గిడుగు వెంకట రామ్మూర్తి, ధ్యాన్‌చంద్ చిత్రపటాలను వుంచి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఎంఈఓ హేమలత మాట్లాడుతూ దేశ భాషలందు తెలుగులెస్స అంటూ తెలుగుబాష ప్రాముఖ్యతను కొనియాడారు. అలాగే ఠశాల విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వపు పోటీలు నిర్వహించి బహుమతులను ప్రధానం చేశారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్‌పోటీలను నిర్వహించి బహుమతులను ప్రదానం చేశారు. నిర్వహించారు. పాఠశాల హెచ్ఎం దేవరాజులురెడ్డి ఆధ్వర్యంలో జరిగినపాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దిగువమోదలపల్లెలో డెంగ్యూ నివారణ చర్యలు

తవణంపల్లె, ఆగస్టు 29 ప్రభాతవార్త:

మండలంలోని దిగుమోదలపల్లెలో గురువారం మం డల వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో డెంగ్యూ నివారణ చర్యలు చేపట్టారు. జిల్లా అదనపు జిల్లా మలేరియా అధికారి ఆర్.రామచంద్రారెడ్డి, సబ్ యూనిట్ ఆఫీసర్ ఫీరూ సాహెబ్, మండల వైద్యాధికారులు డాక్టర్ ప్రియాంక, టీఎస్. మోహన్‌వేలుల అధ్వర్యంలో మండల వైద్యసిబ్బంది డెంగ్యూ నివారణ చర్యలు చేపట్టారు. ఈమేరకు దిగుమోదలపల్లెలో దోమల వచ్చే మలేరియా, డెంగ్యూ, ఫైలేరియా, చికెన్ గున్యా జ్వరాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలో దోమల నివారణ చర్యలు చేపట్టారు. ఈసందర్భంగా డెంగ్యూ అంతం మన పంతం, 'ప్రతి శుక్రవారం డ్రైడే పాటిద్దాం' దోమలు పుట్టకుండా, కుట్టకుండా చేద్దాం. 'అతిసారకు మూలం బహిరంగ మల విసర్జన' అని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ రాజశేఖర్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

ఒకరోజు ముందుగానే పెన్షన్ల పంపిణీకి సిద్ధం

తడ, ఆగస్టు 29 ప్రభాతవార్త

తడ మండలంలోని పెన్షన్ లబ్ధిదారులకు ఈ నెల 31న పెన్షన్ డబ్బులు ఇస్తున్నట్లు ఎంపిడిఓ ఎన్.విజయకుమార్ పేర్కొన్నారు. రాష్ట్రప్రభుత్వం ఆదేశాల మేరకు సెప్టెంబర్ 1న కాకుండా ఒక్కరోజు ముందుగానే ఈ సారి పెన్షన్ ఇస్తున్నట్లు చెప్పారు. 1వ తేదీ ఆదివారం ఉద్యోగులకు సెలవు కావడం వల్ల 31న ఉదయం నుంచే ఈ పండగ మొదలవుతుందని, సచివాలయ సిబ్బంది నేరుగా ఇళ్లకు తెచ్చి డబ్బులిస్తారని లబ్ధిదారులకు అందరూ తెలియజేయాలని చెప్పారు. ఏమయినా పెండింగ్ ఉంటే సెప్టెంబర్ 2న సోమవారం పెన్షన్లు పంపిణీ చేస్తారని ఎంపిడిఓ వివరించారు. పల్లెల్లో కూడా ఈ విషయాన్ని ప్రచారం చేయాలని ఆయన కోరారు.

నేడు మల్లాం ఆలయ పాలక మండలి సమావేశం

చిట్టమూరు, ఆగస్టు 29 ప్రభాతవార్త

చిట్టమూరు మండలం మల్లాం గ్రామంలో వెలసి ఉన్న శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయ పాలక మండలి సమావేశం శుక్రవారం నిర్వహించనున్నట్లు ఛైర్మన్ చిల్లకూరు సాయికుమార్‌రెడ్డి తెలిపారు. ఆలయ ప్రాంగణంలో ఉదయం 9 గంటల నుంచి సమావేశం జరుగుతుందన్నారు. పాలకమండలి ఏర్పడి రెండేళ్లు పదవీ కాలం రేపటితో ముగియనుండటంతో చిట్టచివరి సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. శ్రీసుబ్రహ్మణ్యేశ్వరస్వామి సేవలో తరించి ఆలయ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించి భాగస్వాములైన వారికి, సిబ్బంది, స్వామి సేవకులు, స్థానికులు ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. రెండేళ్ల పాటు ఆలయ కమిటీ ఛైర్మన్‌గా ఆలయాన్ని లక్షల రూపాయలు వెచ్చించి ఎంతో అభివృద్ధి చేశానన్న తృప్తి తనకుందన్నారు. ఇన్నాళ్లు తనకు సహాయ సహకారాలు అందించిన శ్రేయోభిలాషులు, మిత్రులు, గ్రామస్థులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

31న పింఛన్లు పంపిణీ చేయాలి

– ఎంపిడిఓ షాలెట్

చిట్టమూరు, ఆగస్టు 29 ప్రభాతవార్త

ఈ నెల 31వ తేదీన పింఛన్లు పంపిణీ నూరుశాతం పూర్తి కావాలని ఎంపిడిఓ షాలెట్ సూచించారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించిన ఆమె పింఛన్ల పంపిణీపై మాట్లాడారు. సెప్టెంబర్ 1వ తేదీ ఆదివారం కావడంతో 31వ తేదీనే పింఛన్‌దారులందరికీ పింఛన్ నగదు అందజేయాలని తెలిపారు. పింఛన్లు తీసుకోవాల్సిన బయట వ్యక్తులకు సెప్టెంబర్ 2వ తేదీన పింఛన్లు పంపిణీ చేయాలన్నారు. 30వ తేదీ సాయంత్రం సచివాలయాల వద్ద నగదు తీసుకోవాలని సూచించారు. ఉదయం 6 గంటల నుంచే పింఛన్ల పంపిణీ ప్రారంభించి సాయంత్రం 5 గంటలకల్లా పూర్తి చేయాలని తెలియజేశారు.

ముగిసిన టిసిఎల్ టోర్నమెంట్

గూడూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త

గూడూరు పట్టణంలోని అల్లూరు ఆదిశేషారెడ్డి స్టేడియంలో ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో టిసిఎల్ టోర్నమెంట్ కనివిని ఎరగని రీతిలో దిగ్విజయంగా ముగిసింది. విన్నర్‌గా బాలయ్యపల్లి జట్టు, రన్నర్‌గా వాకాడు టీం జట్టు విజేతలుగా నిలిచారు. విజేతలకు షీట్స్ మెడల్స్ గూడూరు శాసన సభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విన్నర్స్‌గా బాలాయపల్లి మండల జట్టుకు, ఆదే విధంగా రన్నర్స్‌గా వాకాడు మడల జట్టుకు క్రీడాకారులను అభినందనలు తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా దిగ్విజయంగా టోర్నమెంట్ నిర్వహించినందుకు ప్రగతి సేవా సంస్థ అధ్యక్షులు కడివేడు చంద్రశేఖర్‌ని అభినందించారు. అనంతరం ప్రగతి సేవా సంస్థ అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ చక్కటి ప్రతిభను ప్రదర్శించి చిన్నపిల్లల్లాగా ఆటను ప్రదర్శించారని టిసిఎల్ ఉపాధ్యాయ క్రీడాకారులను అభినందించారు. వచ్చే ఏడాది రెట్టింపు ఉత్సాహంతో మరిన్ని మండలాలతో నిర్వహించేందుకు ప్రయత్నం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతి సేవా సంస్థ ఉపాధ్యక్షులు బండి ధనుంజయ రెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి నెలబలి భాస్కర్ రెడ్డి, మండల అధ్యక్షులు కొండూరు వెంకటేశ్వర రాజు, బాబు, మల్లికార్జున్ రెడ్డి, ప్రగతి కుటుంబ సభ్యులు పిటి కరిముల్లా, పిల్లిలా శ్రీనివాసులు, మడనూరు సురేష్ రెడ్డి, కెఆర్ఎం చక్కటి ఎంపైరింగ్ నిర్వహించిన ఎంపైర్స్‌గా విజయ్, మణి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

రేస్ స్కూల్‌లో జాతీయ స్పోర్ట్స్ డే వేడుకలు

చిల్లకూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త

చిల్లకూరు మండలం చింతవరం గ్రామంలోని రేస్ ఇంగ్లీస్ మీడియం స్కూల్‌లో గిడుగు వెంకట రామమూర్తి జయంతిని పురస్కరించుకుని తెలుగు భాషా దినోత్సవంను, ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా జాతీయ స్పోర్ట్స్ డేలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ యల్లసిరి బాలచెన్నయ్య తెలుగు భాష యొక్క గొప్పతనం, గిడుగు వెంకట రామమూర్తి గ్రాంథిక భాష నుండి తెలుగును వాడుక భాషలోకి అనువధించడంలో ముఖ్య పాత్ర పోషించారని అందుకే ఆయన జయంతి రోజున తెలుగు భాషా దినోత్సవంను జరుపుకుంటున్నామని పిల్లలకు వివరించారు. అంతే కాకుండా జాతీయ స్పోర్ట్స్ డే యొక్క ప్రాముఖ్యతను పిల్లలకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రెసిడెంట్ గుమ్మడి వెంకట సుబ్బయ్య, కరస్పాండెంట్ యల్లసిరి బాలచెన్నయ్య, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా తెలుగు భాషాదినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవం

చిల్లకూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త

చిల్లకూరు మండలంలోని చింతవరం గ్రామ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు భాషాదినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కథా పుస్తకాలు, సాహిత్య సంపుటికలు, పదబంధాలు సామెతలు, పదపట్టికలు, పద వినోదాలు, కథానికలు, తెలుగు సాహిత్యానికి ఎనలేని సేవ చేసిన అనేక మంది కవులు, కవయత్రిలను గురించి విషయ పరిజ్ఞానాన్ని ప్రదర్శించారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా పిల్లలకు డాడ్జిబాల్, రన్నింగ్ రేస్ తదితర ఆటల పోటీలు నిర్వహించారు. అనంతరం సభలో సభాధ్యక్షులు ప్రధానోపాధ్యాయులు వ్యవహారిక భాషోద్యమ పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు గురించి, హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్ చంద్ గురించి వివరించారు. అనంతరం విజేతలకు బహుమతి ప్రధానం చేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల భాషోపాధ్యాయులు కోదండరామారావు, అమ్మణ్ణి, మెహర్తాజ్, వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాసులు, పాఠశాల బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ గూడూరు ఆధ్వర్యంలో నేషనల్ స్పోర్ట్స్ డే వేడుకలు

గూడూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త

రోటరీ క్లబ్ గూడూరు ఆధ్వర్యంలో నేషనల్ స్పోర్ట్స్ డే మేజర్ ధ్యాన్చంద్ జయంతిని పురస్కరించుకుని అల్లూరు ఆదిశేషారెడ్డి రోటరీ భవన్‌లో గూడూరు పట్టణంలోని విద్యార్థులకు స్పోర్ట్స్ క్విజ్‌ని నిర్వహించారు. ఈ క్విజ్‌లో పట్టణంలోని 16 పాఠశాలలు పాల్గొన్నా యి. ఈ క్విజ్‌లో జీవి శంకరయ్య మెమోరియల్ స్కూల్ ప్రథమ బహుమతిని, విద్యానికేతన్ స్కూలు ద్వితియ బహుమతిని, రత్నం ఇంగ్లీష్ మీడియం స్కూల్ తృతియ బహుమతిని గెలుచుకున్నారు. ఈ కార్యక్రమాన్ని అల్లూరి ఆదిశేషారెడ్డి రోటరీ ట్రస్ట్ ఫర్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ స్పాన్సర్ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ సి. జనార్ధన్ రెడ్డి విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు ఆటల పట్ల అవగాహన పెంచుకునేందుకు ఎంతగానో దోహదపడుతుందని ఆయన అన్నారు. చదువుతో పాటు క్రీడలలో కూడా రాణించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ కొణిదల మునిగిరీష్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ఈ స్పోర్ట్స్ క్విజ్‌ను నిర్వహిస్తున్నామని ఈ క్విజ్ ద్వారా విద్యార్థులలో దేశంలోనే క్రీడల గురించి తెలుసుకునే అవకాశం కలుగుతుందన్నారు. స్పోర్ట్స్ క్విజ్ నందు డాక్టర్ జనార్ధర్ రెడ్డి చేతుల మీదుగా బహుమతి జెవిఎస్ శంకర్ మెమోరియల్ స్కూలు, రెండవ బహుమతి సాయి విద్యానికేతన్, రత్నం ఇంగ్లీష్ మీడియం స్కూలు మూడవ బహుమతి అందుకున్నారు. రోటరీ క్లబ్ సెక్రటరీ జిజి నాయుడు, సీనియర్ రొటేరియన్లు దశరధరామిరెడ్డి, పివీ కృష్ణయ్య, మయూరి శ్యామ్, జగదీష్ నాయుడు, రాంప్రసాద్ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వీఎస్సార్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో

తెలుగు భాషా, జాతీయ క్రీడా దినోత్సవం

గూడూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త

గూడూరు రెండవ పట్టణ పరిధిలోని వీరారెడ్డిపల్లి ప్రాంతంలోని వీఎస్సార్ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్

చారిత్రక నేపథ్యం కలిగిన తెలుగుభాషను

పుత్తూరురూరల్, ఆగస్టు 29 ప్రభాతవార్త: వేల సంవత్సరాల చరిత్ర కలిగి, అత్యంత ప్రాచీన భాషల్లో ఒకటిగా గుర్తింపు పొందిన తెలుగుభాషను స్వచ్ఛమైన భాషగా భావితరాలకు అందించడానికి మనమందరం కృషి చేయాలని పుత్తూరు ఉప విద్యాశాఖ అధికారి ప్రభాకర్‌రాజు పిలుపునిచ్చారు. పుత్తూరు మండలం గొల్లపల్లి ఉన్నత పాఠశాలలో జరిగిన తెలుగుభాష దినోత్సవం సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఎందరో కవులు తెలుగుభాష ఔన్నత్యాన్ని ప్రపంచం నలుమూలలా చాటి చెప్పారన్నారు. అలాగే అంతర్జాతీయ క్రీడి దినోత్సవం పురస్కరించుకుని హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ యొక్క ఆదర్శాన్ని ప్రతి విద్యార్థి అలవరచుకోవాలని, శారీరకంగా మానసికంగా ఎదగాలంటే ప్రతి విద్యార్థి క్రీడా స్ఫూర్తి ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వివిధ క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో నాగలాపురం ఎంఈవో బాబయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు భారతి, విద్యా కమిటీ చైర్మన్ ముని శ్రీనివాసులు, తెలుగు ఉపాధ్యాయులు నరసింహులు, ప్రభావతి, సుబ్రహ్మణ్యంనాయుడు, వ్యాయామ ఉపాధ్యాయులు గోపికృష్ణతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య పాఠశాలలో తెలుగుబాషా దినోత్సవ వేడుకలు

పుత్తూరురూరల్, ఆగస్టు 29 ప్రభాతవార్త: మండలంలోని పరమేశ్వరమంగళం శ్రీ చైతన్య పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గోపి ఆధ్వర్యంలో తెలుగుబాషా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏజీఎం సురేష్ పాల్గొన్నారు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి నృత్య ప్రదర్శన, ఉపన్యాసాలతో అలరించారు. కార్యక్రమంలో అకడమిక్ కో-ఆర్డినేటర్ బాలాజీ, ఇన్‌చార్జి వినోద్, ప్రైమరీ ఇన్‌చార్జి సౌమ్య, నాగేష్, ఏవో విజయ్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

శ్రీ పద్మావతి మహిళా వర్సిటీలో తెలుగు భాషా దినోత్సవ వేడుకలు

తిరుపతి విద్య,ఆగస్టు 29,ప్రభాతవార్త: శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం,తెలుగు అధ్యయన శాఖ వారు తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన కవి సమ్మేళనం దిగ్విజయంగా జరిగింది.ఈ కార్యక్రమంలో తెలుగు శాఖాధ్యక్షులు ఆచార్య కొలకలూరి మధుజ్యోతి మాట్లాడుతూ వ్యవహారిక భాషలో మాట్లాడటానికి కృషి చేసిన గిడుగు రామమూర్తి కి అభినందనీయులన్నారు.పరమిత సామాజిక వర్గానికే పరిమితమైన గ్రాంథిక భాష నేడు వ్యవహారిక భాషగా ఎందరికో చేరువ కావడం ఆనందదాయకమన్నారు.మహజుళా వైద్యులు-భద్రత అనే అంశం పై నిర్వహించిన కవి సమ్మేళనం లో వివిధ శాఖల విద్యార్థినులు పాల్గొని కవిత్వ పఠనం చేశారు.ఈ కార్యక్రమంలో డా.వై.సుభాషిణి,డా.డి యువశ్రీ,డా.బి లక్ష్మీ ప్రియ.పరిశోధక విద్యార్థినులు పాల్గొన్నారు.

31నే నిరుపేదలకు పెన్షన్లు : కమిషనర్, ఎంపిడిఓ

శ్రీకాళహస్తి,/శ్రీకాళహస్తిరూరల్,ఆగస్టు 29 ప్రభాతవార్త శ్రీకాళహస్తి మున్సిపాలిటి, రూరల్ మండలంలో నిరుపేదలకు ఈ నెల 31నే సామాజిక పెన్షన్లు అందించుటకు నిర్ణయించినట్లు మున్సిపల్ కమిషనర్ ఉమామహేశ్వరరావు, శ్రీకాళహస్తి ఎంపిడిఓ రఫీఖాన్ గురువారం తెలిపారు.ప్రభుత్వం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్లను శనివారమే అందించుటకు ఆదేశించినట్లు తెలిపారు. సచివాలయ ఉద్యోగులు ఆ రోజు ఇంటింటికి వెళ్ళి పెన్షన్లు అందించనున్నట్లు తెలిపారు.1వ తేది ఆదివారం రావటంతో శనివారమే అందించుటకు నిర్ణయించినట్లు అధికారులు వివరించారు.

అథ్లేటిక్స్‌లో గురుకులం విద్యార్థుల ప్రతిభ

శ్రీకాళహస్తి,ఆగస్టు 29 ప్రభాతవార్త తిరుపతి ఎస్‌వి యూనివర్శిటిలో నిర్వహించిన అథ్లేటిక్స్ పోటీల్లో శ్రీకాళహస్తిలోని కాసాగార్డెన్ వద్ద ఉన్న గురుకుల పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను చూపి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించి గురుకులంకు గుర్తింపు తెచ్చారు. తిరుపతి వెంకటేశ్వర యూనివర్శిటీ అథ్లేటిక్స్ సౌత్ జోన్ పోటీలు అండర్ 14 బాల బాలికలకు నిర్వహించారు.ఈ పోటీలకు కాసాగార్డెన్‌లోని బాలికలు హాజరయ్యారు. ఎనిమిదవ తరగతి చదువుతున్న ఐ వాసంతి హై జంప్ పోటీల్లో మొదటి స్థానం సాధించింది. జి.లాలిత్య, పి.సుకన్యలు రన్నింగ్ రేసులో ద్వితీయ స్థానం సాధించారు.వారు రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారు. గురువారం పాఠశాల ఆవరణలో జరిగిన క్రీడాదినోత్సవం సందర్భంగా ప్రతిభను చూపి రాష్ట్ర స్థాయి పోటీలకు అవకాశం సాధించిన విద్యార్థులను సత్కరించారు.

శాస్త్రోక్తంగా విగ్రహ ప్రతిష్ట

శ్రీకాళహస్తి, ఆగస్టు 29 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి పట్టణంలోని ముత్యాలమ్మగుడి వీధిలోని సత్యసాయి బాబా ఆలయంలో గురువారం భవాని శంకరబిందు విగ్రహ ప్రతిష్టను జరిపారు. ఇక్కడి ఆలయంలో ప్రతిరోజూ ఆధ్యాత్మిక చింతన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలతో పునీతమౌతుంది. ఈ నేపథ్యంలో నిర్వాహకులు పాండురంగారావు ఇక్కడ భవాని శంకర బిందు విగ్రహాన్ని ప్రతిష్టించారు.ఈ విగ్రహానికి గురువారం కుంభాభిషేకం జరిపారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి మాజీ చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ కార్యక్రమాల్లో పాండురంగారావు సరస్వతమ్మ దంపతులు, దామోదరం నాయుడు, నాగభూషణం, దాము,సునీల్, చెంగయ్య భక్తులు పాల్గొన్నారు.

జనసేన ఆధ్వర్యంలో అన్నదానం

శ్రీకాళహస్తి, ఆగస్టు 29 ప్రభాతవార్త

పట్టణంలో డొక్కాసీతమ్మ స్ఫూర్తితో ప్రతి గురువారం జనసేన ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్న విషయం విదితమే. నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జి వినుత కోట ఆధ్వర్యంలో ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కాసీతమ్మ స్ఫూర్తితో 7వ వారం స్థానిక ఆర్టీసి బస్టాండు వద్ద గురువారం జనసేన నాయకులు పేట చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సుమారు 500మందికి అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలోచంద్రబాబు, నాయకులు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

సిఐ తిమ్మయ్యను సత్కరించిన తెదేపా నాయకులు

.తొట్టంబేడు, ఆగస్టు 29 ప్రభాతవార్త బుచ్చినాయుడు కండ్రిగ సర్కిల్ తొట్టంబేడు మండల సిఐ తిమ్మయ్యను గురువారం మండల పార్టీ అధ్యక్షుడు గాలిమురళీ నాయుడు ఆధ్వర్యంలో దుశ్శాలువతో సత్కరించి పుష్ప గుచ్చం అందించారు. ఈసందర్భంగా సిఐ మాట్లాడుతూ మండల సమస్యలపై మురళీనాయుడుతో చర్చించారు. గత ప్రభుత్వంలో దేశం నాయకులపై, కార్యకర్తలపై అక్రమ కేసులు నమోదు చేయడం, ఇసుక మాఫియా, గ్రావెల్ మాఫియా, భూకబ్జాలు చేయడంపై ప్రశ్నించిన వారిపై దాడులు చేయడం జరిగిందని మురళీనాయుడు సిఐకు వివరించారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి చోడవరం చంద్రారెడ్డి, ఫకీర్‌రెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు వేడాం కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

నాయీబ్రాహ్మణులకు వేతనం పెంపు

తిరుమల,ఆగస్ట్ 29ప్రభాతవార్తప్రతినిధి: తిరుమల కల్యాణకట్టలో పీస్‌రేట్ క్షురకుల వేతనం 25వేల రూపాయలు పెంచడంపట్ల హర్షం వ్యక్తం చేశారు. టిడిపి అధినేత, ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు గత ఎన్నికల్లో ఇచ్చిన హామీమేరకునాయీబ్రాహ్మణులసంక్షేమానికివేతనాలు పెంచడంతో గురువారం ఉదయం కల్యాణకట్టలో పనిచేసే పీస్‌రేట్‌క్షురకులుసిఎం,డిప్యూటీసిఎంచిత్రపటాలకుపాలాభిషేకం,పాదాలమండపంవద్ద కొబ్బరికాయలు కొట్టారు.

ఘనంగా తెలుగుభాషా దినోత్సవం

తిరుపతిటౌన్,ఆగస్ట్ 29ప్రభాతవార్త: తెలుగుభాషాదినోత్సవం సందర్భంగా గురువారం ఉదయం తిరుపతిలో బిజెపి నాయకు లు గిడుగు రామ్మూర్తి చిత్రపటానికిపూలమాలలు వేసి నివాళుల ర్పించారు. స్థానిక తపాల కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్ర మంలో బిజెపి నాయకులు గుండాల గోపీనాథరెడ్డి, తొండమా నాటి సుబ్రమణ్యంరెడ్డి, కళ్యాణి, కళావతి, యువరా జు, మస్తాన్‌నాయుడు, రాధాకృష్ణారెడ్డి పాల్గొని గిడుగు తెలుగుభాష అభివృద్ధికి చేసిన కృషిని వివరించారు.

త్వరలో జనశక్తి ట్రేడ్‌యూనియన్

తిరుపతిటౌన్,ఆగస్ట్ 29ప్రభాతవార్త: జనసేన పార్టీకి ట్రేడ్ యూనియన్ ఏర్పాటు అవసరమని, త్వరలోనే జనశక్తిట్రేడ్‌యూనియన్ పేరుతో ఏర్పాటుకు కృషి చేస్తానని రాష్ట్రమంత్రి కందుల దుర్గేష్ హామీ ఇచ్చారు. మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయంలో గురువారం జనశక్తిట్రేడ్ యూనియన్ కౌన్సిల్ అధ్యక్షుడు అళహరి సుధాకర్, అధ్యక్షుడు తోకల అశోక్‌కుమార్, ఉపాధ్యక్షుడు మల్లికార్జున్, శ్రీనివాసులు, తోట శ్రీనివాస్, కొట్టే అయ్యప్ప, శివయ్య, తోట రమేశ్‌లు కలిసి ట్రేడ్‌యూనియన్ ఏర్పాటుపై వివరించారు. త్వరలోనే ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌తో చర్చించి ఏర్పాటుకు చూస్తానని హామీ ఇచ్చారన్నారు.

ఘనంగా తెలుగుభాషా దినోత్సవ వేడుకలు

తొట్టంబేడు, ఆగస్టు 29 ప్రభాతవార్త

పట్టణంలోని తెలుగుగంగ కాలనీలో ఉన్న ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో గిడుగు వెంకట రామమూర్తి పుట్టినరోజు సందర్భంగా తెలుగుభాషా దినోత్సవాన్ని ప్రిన్సిపల్ డాక్టర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో కళాశాల సెమినార్ హాలులో తెలుగు విభాగం ఆధ్వర్యంలో గిడుగు రామమూర్తి జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రిన్సిపల్ రాజశేఖర్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. కార్యక్రమంలో విద్యార్థినులు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అనంతరం ఆన్లైన్ క్విజ్ పోటీల్లో గెలుపొంది రాష్ట్రంలోని వివిధ కళాశాల విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం వందన సమర్పణ, జాతీయ గీతాలాపనతో కార్యక్రమాలు ముగిసాయి. కార్యక్రమంలో పలువురు కళాశాల అద్యాపకులు , విద్యార్థినులు పాల్గొన్నారు.

పార్థివ దేహం రవాణాకు ఉచిత వాహనం

తిరుపతిరూరల్, ఆగష్టు29 ప్రభాతవార్త: పార్థివ దేహం ఉచిత రవాణా వాహనాన్ని రాష్ట్ర సివిల్ సప్లై మాజీ చైర్మెన్ సైకం జయచంద్రారెడ్డి ప్రారంభించారు. పవిత్ర పుణ్యక్షేత్రంలో మరణించినవారి పార్థివ దేహాన్ని ఉచితంగా రవాణా చేయనున్నట్లు తెలిపారు. మానవతా స్వచ్ఛంధ సేవా సంస్థ పర్యావరణ పరిరక్షణ నిమిత్తం మొక్కల పెంపకం, ఉచిత వైద్య శిభిరాలు, శాంతి ర్యాలీలు, అపదలో ఉన్నవారికి ఆర్థిక సాయం అందిస్తూ మానవత్వాన్ని చాటుతుందని సైకం అన్నారు. ఈ కార్యక్రమంలో రుయా సూపరింటెండెంట్ డాక్టర్ రవిప్రభు, తుడ ఈఈ క్రిష్ణారెడ్డి, మానవతా సభ్యులు భార్గవ్, వేణుగోపాల్, గంగిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, కిరణ్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీహరిపురంలో ఘనంగా తెలుగు బాషా దినోత్సవం

విజయపురం, ఆగస్టు 29 ప్రభాతవార్త: విజయపురం మండలం శ్రీహరిపురం జిల్లా పరిషత్‌ఉన్నత పాఠశాలలో తెలుగుబాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో హరిప్రసాద్‌వర్మ మాట్లాడుతూ దేశ భాషల్లో గిడుగు వెంకట రామమూర్తి మేజర్ ధ్యానచంద్ చిత్రపటాలకు పూలమాలలు వేసి జయంతి ఉత్సవాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ సురేష్, వైస్ చైర్మన్ హైలావతి, ప్రధానోపాధ్యాయులు విజ్ఞాన ప్రసాద్, ఉపాధ్యాయులు విజయచంద్రిక, సునీత, రాధాకుమారి, వెంకటేష్, గోపి, విజయకుమార్, విజయవర్మ, వెంకమరాజు, లక్ష్మిపతి పాల్గొన్నారు.

దాతృత్వపు పరిమళాలు ఆ దంపతులు

చంద్రగిరి, ఆగస్టు 29 ప్రభాతవార్త: దాతృత్వపు పరిమళాలను వెదజల్లుతున్న ఆ దంపతులకు సూపరింటెం డెంట్ డాక్టర్ అరుణ కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి (సిహెచ్‌సి) వచ్చే రోగుల సౌకర్యార్థం చంద్రగిరికి చెందిన పిచ్చి విశాలాక్షి జనార్దన్ రెడ్డి దంపతులు గురువారం టేకుతో తయారు చేయించిన 4 బెంచీలను వితరణ చేశారు. ఇప్పటికే పలుమార్లు ఆసుపత్రికి వైద్య పరికరాలతో పాటు ఇన్వెటర్‌ను వితరణ చేసిన ఈ దంపతులు ప్రసూతి మహిళలు కూర్చునేందుకు అనువుగా బెంచీలను తయారు చేయించి ఆసుపత్రి సూపరింటెండెంట్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి.శ్రీసస్యశ్రీ, డాక్టర్ కె.కవిత, డాక్టర్ టి.స్వర్ణలత, డాక్టర్ వి.రవీంద్రనాథ్ ఠాగూర్, డాక్టర్ బి.కీర్తి, డాక్టర్ కె.పావన్,డాక్టర్‌షేక్‌జీనత్ పర్వానా, డాక్టర్ సోమశేఖర్, హెడ్ నర్స్ కళావతి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు

దృష్టి హీనతపై ప్రజలకు అవగాహన , సూపరింటెండెంట్ డాక్టర్ అరుణ

చంద్రగిరి, ఆగస్టు 29 ప్రభాతవార్త: జాతీయ నేత్రదాన పక్షోత్సవాలలో నేత్ర సమస్యలపై ప్రజలను చైతన్య పరుస్తున్నట్లు ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అరుణ తెలిపారు. స్థానిక ఏరియా ఆసుపత్రిలో గురువారం ఆమె మాట్లాడుతూ ఆగస్టు 25 నుండి సెప్టెంబర్ 8 వరకు జాతీయ నేత్రదాన పక్షోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మీ కుటుంబంలోని వ్యక్తి మరణించినప్పుడు వారి నేత్రాలను దానం చేయడం ద్వారా అంధత్వంతో భాధపడుతున్న ఇద్దరికి కంటి చూపును అందించవచ్చన్నారు. ఇందుకు మీరు నేత్రదానానికి సంబంధించి మద్దతు ఇవ్వవచ్చన్నారు. స్త్రీ, పురుషులలో ఎవరు ఏమతానికి చెందిన వారైనప్పటికీ, నేత్రదానం చేస్తున్నట్లు ప్రకటించకపోయినప్పటికీ మీ సమీపంలోని ఐ బ్యాంక్‌ను సంప్రదించి నేత్రదానం చేయడానికి ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో నేత్రవైద్య నిపుణులు డాక్టర్ కీర్తి, డాక్టర్ కవిత, డాక్టర్ సోమశేఖర్, చుష్మ, డాక్టర్ ఠాగూర్, డాక్టర్ సస్యశ్రీ, డాక్టర్ స్వర్ణలత, డాక్టర్‌పావన్, హెడ్ నర్స్ కళావతి, నేత్ర వైద్య సహాయకులు బాలాజీ, సుజాత, దాము, పాల్గొన్నారు.

గిడుగు వెంకట రామమూర్తి చిరస్మరణీయులు

ఘనంగా తెలుగు భాషా దినోత్సవ వేడుకలు , బ్లూమింగ్ బడ్స్ స్కూల్ చైర్మన్ హితేంద్రనాథ్ రెడ్డి

చంద్రగిరి, ఆగస్టు 29 ప్రభాతవార్త: వ్యవహారిక భాషోద్యమ నాయకుడు గిడుగు వెంకట రామమూర్తి చిరస్మరనీయులని బ్లూమింగ్ బడ్స్ స్కూల్ చైర్మన్ హితేంద్రనాథ్ రెడ్డి కొనియాడారు. గురువారం పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు భాషను గ్రాంధిక భాష నుండి తెలుగు వ్యవహారిక భాషలోనికి తీసుకువచ్చిన బహుభాషా కోవిధుడు గిడుగు జయంతి రోజును తెలుగుభాషా దినోత్సవంగా జరుపుకోవడం ఆనందంగా వుందన్నారు. దేశంలో అధికారిక గుర్తింపు కలిగిన 22 భాషలలో తెలుగు భాషకు మూలం ద్రావిడ భాష అన్నారు. ఆంధ్రప్రదేశ్ అధికారిక భాష చట్టం ద్వారా 1966లో తెలుగు భాషను అధికారిక భాషగా ప్రభుత్వం ప్రకటించినట్లు తెలిపారు. తెలుగును కాపాడుకోవలసిన బాధ్యత మనందరిపై వుందన్నారు. తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులు తెలుగుతల్లి, గిడుగు వెంకట రామమూర్తి, శ్రీకృష్ణ దేవరాయులు,వేమనవేషధారణలతోఆకట్టుకున్నారు.భోదనా,భోదనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

కరకంబాడిలో ఘనంగా క్రీడా దినోత్సవ వేడుకలు

రేణిగుంట, ఆగస్టు 29 ప్రభాతవార్త: రేణిగుంట మండలం కరకంబాడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకుని క్రీడల పోటీలు గురువారం వైభవంగా నిర్వహించారు. ముందుగా ప్రముఖ భారత హాకీ క్రీడాకారుడు ధ్యానచంద్, తెలుగు బాషా ప్రవీణుడు గిడుగు రామూర్తి జయంతిని పురస్కరించుకుని వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తరువాత విద్యార్థులకు వివిధ రకాల క్రీడా పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు విజయకుమార్, బీజేపీ యువ నాయకులు, ఓబీసీ యువసేన నేత వెంకటాద్రి యాదవ్, అంబేద్కర్ బహుజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు అంబేడ్కర్ స్టార్ కృష్ణ, ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్, ఆర్‌సీఆర్ బిజినెస్ స్కూలు డైరెక్టర్ రవికుమార్ చౌదరి, ఆషా స్వచ్ఛంద సేవాసంస్థ అధ్యక్షులు జూలియన్ రాజు తదితరులు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పుష్పలత, ఉపాధ్యాయులు, విద్యార్థులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఓవరాల్ ఛాంపియన్స్ తిరుపతి జిల్లా జట్టు..

రేణిగుంట, ఆగస్టు 29 ప్రభాతవార్త: జాతీయ క్రీడి దినోత్సవం సందర్భంగా రేణిగుంట బాలికల ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ముగిసిన 4వ రాష్ట్ర గ్రాప్లింగ్ కుస్తీ పోటీల్లో తిరుపతి జిల్లా జట్టు ఓవరాల్ ఛాంపియన్‌షిప్ సాధించింది. పోటీలు ఈ నెల 25 నుంచి 26 వరకు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు గురువారం బహుమతులను అందజేశారు. జిల్లా జట్టు జూనియర్ సీనియర్ విభాగాల్లో 36 బంగారు పతకాలు, 12 రజిత పతకాలు, 7 కాంస్య పతకాలు సాధించారు. విజేతలుగా నిలిచిన క్రీడాకారులు వచ్చే నెల చివరి వారంలో హర్యానాలో జరిగే జాతీయస్థాయి కుస్తీ పోటీల్లో పాల్గొంటారని పాఠశాల ప్రధానాచార్యులు విష్ణువర్ధనం తెలిపారు. బహుమతి ప్రధానోత్సవంలో ఆర్గనైజింగ్ కార్యదర్శి రేఖా రాణి, గ్రాప్లింగ్ అధ్యక్షులు సురేంద్రరెడ్డి, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, తల్లిదండ్రుల కమిటీ సభ్యులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

అధికారులను మర్యాదపూర్వకంగా కలసిన జనసేన నేతలు

రేణిగుంట, ఆగస్టు 29 ప్రభాతవార్త: సార్వత్రిక ఎన్నికల అనంతరం ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వం అధికార బాధ్యతలను చేపట్టిన తరువాత సాధారణ బదిలీలో భాగంగా రేణిగుంట మండలంలో ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన అధికారులను శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి కోట వినుత ఆదేశాల మేరకు జనసేన నేతలు గురువారం మర్యాదపూర్వకంగా కలసి వారిని సన్మానించారు. తహసీల్దార్ సురేష్ బాబు, అర్బన్ సీఐ శరత్ చంద్ర, ఎంపీడీవో విష్ణు చిరంజీవి, తదితరులను విడివిడిగా వారి కార్యాలయాల్లో కలసి మండల అభివృద్ధి, శాంతిభద్రతలపై చర్చించారు. ఈ సందర్భంగా వారిని ఘనంగా సత్కరించారు.జనసేన పార్టీ నేత నగరం భాస్కర్‌బాబు, జనసేన పట్టణ అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, మండల జనసేన ఉపాధ్యక్షులు కేవలం జగదీష్, వాకాటి బాలాజీ, వార్డు మెంబరు మహబూబ్ బాషా, పార్టీ నేతలు త్యాగరాజు, శ్రీనివాసులు, సుధాకర్, నాథముని, రాధాకృష్ణ, రాజ్‌కుమార్ ఉన్నారు.

క్యాంపస్ ఇంటర్వ్యూలో 11మంది ఎంపిక

తొట్టంబేడు, ఆగస్టు 29 ప్రభాతవార్త స్వామి విద్యాప్రకాశనంద డిగ్రీ కళాశాలలో జెకెసి విభాగం ఆధ్వర్యంలో గురువారం ఉద్యోమేళాను నిర్వహించారు. ఇందులో అపోలో ఫార్మసీ, యంగ్ ఇండియా వారు పాల్గొనగా ఉద్యోగమేళాకు 21మంది అభ్యర్థులు హాజరవగా వీరికి ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహిం చి సర్టిఫికెట్లు పరిశీలించి 11మందిని ఎంపికచేశారు. ఎంపికైన వారికి రూ.10 నుంచి రూ.15వేల వేతనం మరియు ఇతర అలవెన్సులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఎంపికైన వారికి ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.శ్రీలత నియామకపత్రాలు అందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా.కె.నరసింహవర్మ, జెకెసి కోఆర్డినేటర్ డా.సతీష్, జెకెసి ఎఫ్‌టిఎం పి.గిరిజమ్మ, కంపెనీ హెచ్‌ఆర్‌లు జగదీష్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి డివిజన్

యస్.జీ.యస్.ఆర్ట్స్ కళాశాలలో తెలుగుభాషా దినోత్సవం వేడుకలు

తిరుపతి విద్య ఆగష్టు 29,ప్రభాతవార్త: శ్రీ గోవిందరాజస్వామి ఆర్ట్స్ కళాశాలలో గురువారం తెలుగుభాషా దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయని కళాశాల ప్రిన్సిపల్ డా.బి సత్యనారాయణ తెలిపారు.కళాశాలలోని తెలుగు విభాగం వారు తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థినీ విద్యార్థులకు వ్యాసరచన,వక్తృత్వ పోటీలను నిర్వహించారు.బహుమతి ప్రదాన కార్యక్రమానికి ఏర్పాటు చేసిన సమావేశానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డా.బి.సత్యనారాయణ విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ గిడుగు వెంకటరామమూర్తి జన్మదినాన్ని తెలుగు భాషా దినోత్సవంగా ఎందుకు జరుపుకుంటున్నాము తెలిపారు.తెలుగు విభాగాధిపతి డా.ఏం.మాదన్న తెలుగు భాషా దినోత్సవం యొక్క ప్రత్యేకతను,గిడుగు వ్యావహారిక భాషోద్యమ పితామహుడు గా ఎలా కీర్తింపబడ్డారు అను విషయాలను వివరించారు.తెలుగు అధ్యాపకురాలు డా.యన్.వసంతకుమారి సంస్కృతం అధ్యాపకుడు డా.కే.కోటేశ్వరయ్య విద్యార్థులకు తెలుగు భాషా ప్రశస్త్యాన్ని గురించి చక్కని సందేశాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

భాష్యం పాఠశాలలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవ వేడుకలు.

తిరుపతి విద్య, ఆగస్టు 29 ప్రభాతవార్త: స్థానిక వరదరాజనగర్ శ్రీపురం ఉన్న భాష్యం పాఠశాలలో జోనల్ ఇన్చార్జి లక్ష్మణ్ ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు తెలుగు తల్లి, కృష్ణదేవరాయలు,కవులు,పరమానందయ్య శిష్యులు వేషాధారణలోపాఠశాలలోఆహ్లాదకరమైనవాతావరణం నెలకొల్పారు.వివిధ కవుల వేషధారణలో విద్యార్థులు వేమన, సుమతి పద్యాలను చెప్పారు. తెలుగు వాక్యాలు క్లుప్తంగా విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బాలాజీ,లిటిల్ చాంప్స్ ఇంచార్జి సుధాకుమారి,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ ప్లాంట్ ఫోర్ మదర్ కార్యక్రమం

తిరుపతి విద్య, ఆగస్టు 29,ప్రభాతవార్త: ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయము ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం,వ్యవసాయ పాలిటెక్నిక్ కలసి భారత ప్రభుత్వముచె తలపెట్టిన మొక్కల నాటు కార్యక్రమము అయినా ఏక్ పేడ్ మాకె నామ్ (ప్లాంట్ ఫోర్ మదర్) అను కార్యక్రములో భాగంగా వ్యవసాయ పరిశోధన ప్రాంగణంనందు చెట్లు నాటటం జరిగినది.ఈ కార్యక్రములో డా.వి.సుమతి సహా పరిశోధన పంచాలకులు, శాస్త్రవేత్తలు, బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య పా

శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ, పోలేరమ్మ అమ్మవార్ల హుండీ ఆదాయం రూ. 21,70,513

చిల్లకూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త చిల్లకూరు మండలం తూర్పు కనుపూరు గ్రామం నందు స్వయంభుగా వెలసి వున్న శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి దేవస్థానంలో గురువారం అమ్మవారి హుండీ లెక్కింపు చేయగా 81 రోజులకు గాను శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి దేవస్థానంలో 18,78,349 రూపాయిలు, శ్రీ పోలేరమ్మ అమ్మవారి దేవస్థానం నందు 2,92,164 రూపాయిలు, మొత్తం 21,70,513 రూపాయిలు వచ్చింది. ఈ కార్యక్రమంలో చైర్మన్ సిద్ధారెడ్డి ఇంద్రసేనారెడ్డి, కార్యనిర్వహణ అధికారి కె. నవీన్ కుమార్, ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ బాబు, సభ్యులు డి. చంద్రశేఖర్ రెడ్డి, చేవూరు శ్రీనివాసులు, బాలు బాలాజీ పాల్గొన్నారు.

14న జరిగే లోక్ అదాలత్‌ను విజయవంతం చేయండి

ఏడవ అదనపు జిల్లా న్యాయమూర్తి షమ్మీ పర్వీన్ సుల్తానా బేగం

గూడూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త సెప్టెంబర్ 14న జరిగే లోక్ అదాలత్‌ను విజయవంతం చేయండని ఏడవ అదనపు జిల్లా న్యాయమూర్తి షమ్మీ పర్వీన్ సుల్తానా బేగం కోరారు. గూడూరు రెండో పట్టణ పరిధిలోని కోర్టు భవన సముదాయంలో వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన ముందస్తు సమీక్షలో ఆమె పాల్గొని పలు సూచనలు ఇచ్చారు. జిల్లా న్యాయమూర్తి షమ్మీ పర్వీన్ సుల్తానా బేగం మాట్లాడుతూ త్వరలో జరిగే లోక్ అధాలత్‌లో పోలీస్ స్టేషన్ల వారీగా ఉన్న కేసులు గుర్తించి కక్షిదారులతో మాట్లాడి రాజీమార్గంలో కేసులు పరిష్కారం అయ్యేలా చూడాలని పోలీసులకు సూచించారు. ఈ అధాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యేలా అందరూ సమన్వయంతో పనిచేయాలని జిల్లా న్యాయమూర్తి కోరారు. ఈ సమావేశంలో న్యాయమూర్తులు సులోచన రాణి, న్యాయవాదులు, డిఎస్పి రమణ కుమార్, ఒకటో పట్టణ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

తెలుగుకు " గిడుగు " క్రీడలకు ధ్యాన్ చంద్...!

చౌడేపల్లి, ఆగస్టు 29 ప్రభాతవార్త తెలుగు భాషకు గిడుగు రామమ్మూర్తి గొడుగు పడితే క్రీడలకు ధ్యాన్‌చంద్ ఊపిరి పోశారని పలువురు కొనియాడారు. తెలుగుభాషా, జాతీయ క్రీడా దినోత్సవాలను పురస్కరించుకొని మండల వ్యాప్తంగా గల పాఠశాలల్లోలో పలు కార్యక్రమాలు చేపట్టారు. స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యానోపాధ్యాయుడు నాగరాజరెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. గిడుగు రామమ్మూర్తి, ధ్యాన్‌చంద్‌లో జీవిత విశేషాలను గురించి వివరించారు. ముఖ్యంగా విద్యార్థుల వివిధ దుస్తుల వేషధారణ చూపరులను ఆకట్టుకొంది. తెలుగుతనం ఉట్టిపడే విధంగా దుస్తులు ధరించారు.

డిప్యూటీ సొలిసిటర్ జనరల్ ఆప్ ఇండియా హైకోర్టు ఆఫ్ ఆంధ్రప్రదేశ్ పసల పొన్నరావుకి ఘన స్వాగతం

తిరుపతి క్రీడ, ఆగస్టు 29, ప్రభాతవార్త తిరుపతి రాష్ట్రీయ సాంస్కృతిక్ విద్యా పీఠం అతిథి గృహానికి చేరుకున్న డిప్యూటీ సొలిసిటర్ జనరల్ ఆప్ ఇండియా హైకోర్టు ఆఫ్ ఆంధ్రప్రదేశ్ పసల పొన్నరావుకి బిజేపి నాయకులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయనను బిజేపి నాయకులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజేపి జిల్లా సాంస్కృతిక విభాగం కన్వీనర్ గుండాల గోపినాథ్, బిజేపి సీనియర్ నాయకులు కట్టమంచి చంద్రబాబు యాదవ్, పిఎల్ ఉత్తన్న తొండ మునాటి సుబ్రమణ్యం రెడ్డి, పనిభూషణ రెడ్డి, స్థానికులు చిత్రపు హనుమంతరావు, రమేష్, ప్రభాకర్, లక్ష్మయ్య, గంధం వెంకటముని తదితరులు పాల్గొన్నారు.

రేపు సామాజిక పెన్షన్లు పంపిణీ : కలెక్టర్

చిత్తూరు, ఆగస్టు 29 ప్రభాతవార్త:

ఎన్టీఆర్ భరోసా పథకం కింద లబ్దిదారులకు ప్రతి నెలా 1వ తేదీ పంపిణీ చేసే సామాజిక పెన్షన్లను సెప్టెంబర్ నెలకు సంబంధించి శనివారం తెల్లవారుజాము నుండి పంపిణీ చేయడం జరుగుతుందని కలెక్టర్ సుమిత్‌కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం ప్రతి నెల 1వ తేదీను 'పేదల సేవలో' అనే కార్యక్రమం కింద ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను లబ్దిదారుల ఇంటి వద్దకు వెళ్ళి పంపిణీ చేసేదన్నారు. అయితే సెప్టెంబర్ 1వ తేదీ ఆదివారం కావడంతో ఆగస్టు 31 నాటికే పెన్షన్ల పంపిణీ చేపట్టి పూర్తి చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. లబ్దిదారులకు ఆగస్టు 31న పెన్షన్లు అందకుంటే అలాంటి వరకు ఆగస్టు 2 సోమవారం పెన్షన్ అందించడానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు.

మార్కెట్లోకి టాటా నూతన ఎలక్ట్రిక్ కారు విడుదల

తిరుపతి విద్య,ఆగస్టు 29,ప్రభాతవార్త:

నాణ్యతా పమ్రాణాలకు పెట్టింది పేరైన టాటా మోటర్స్ ఎలక్ట్రిక్ కార్ల తయారీలోనూ తన పేరును చాటుకుం టోంది. తాజాగా టాటా కర్వ్ ఎలక్ట్రికల్ వాహనాన్ని మార్కెట ట్లోకి విడుదల చేసింది. తిరుపతి నగర సరిధిలోని విజయ భారతి ఆటోమోబైల్స్లో గురువారం తిరుపతి జిల్లా రవాణా శాఖాధికారి ఆదినారాయణ ముఖ్య అతిథిగా కారును మార్కెట్లోకి విడుదల చేశారు.ఈ సందర్భంగా విజయ భారతి ఆటో మోబైల్స్ ఎండీ సభాపతి వెంకటరమణ మాట్లాడుతూ కేవలం 15 నిమిషాల ఛార్జింగ్తో 150 కిలో మీటర్ల దూరం ప్రయాణించవచ్చన్నారు.6 ఎయిర్ బ్యాగ్ దూర ప్రాంతాల ప్రయాణానికి అనువైన వాహనంగా టాటా కర్వన్ను చెప్పవచ్చన్నారు.రెండు వేరియంట్లతో టాటా కర్వ వినియోగదారులకు అందుబాటులో ఉందన్నారు.కారుకు అమర్చిన బ్యాటరీ,మోటర్ 8 సంవత్సరాలు, వాహనానికి 3 సంవత్సరాలు వారెంటీలు ఉన్నాయన్నారు.జిల్లా రవాణాశాఖాధికారి ఆదినారాయణ మాట్లాడుతూ ఎలక్ట్రిక్ల్ వాహనాలకు ఛార్జింగ్ పెట్టే సమయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు.ఈ కారు ప్రారంభ కార్యక్రమంలో టాటా కస్టమర్ కేర్ విభాగ ఇన్చార్జ్ హరివిగ్నేష్,ఎస్సై తిరుపతి రీజియన్ మేనేజర్ ఎస్.వెంకటేశ్వర్లు,ఇండియన్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ లలిత,ఆటోమోబైల్ షోరూం సిబ్బంది పాల్గొన్నారు.

పారిశ్రామిక అభివృద్ధి పార్క్ ఏర్పాటు చేయాలి

పరిశ్రమల మంత్రికి భానుప్రకాశ్ విజ్ఞప్తి

పుత్తూరు, ఆగస్టు 29 ప్రభాతవార్త : నగరి నియోజకవర్గం విజయపురం మండలం లోని కోసలనగరంలో పారిశ్రామిక అభివృద్ధి పార్క్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్ రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టి.జి.భరత్‌ను కోరారు. ఈ మేరకు ఆయన గురువారం అమరావతిలో మంత్రిని కలిసి విజ్ఞప్తి చేశారు. అలాగే నగరి నియోజకవర్గంలో అధికంగా వున్న మరమగ్గ కార్మికుల కోసం టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటుకు వున్న అవకాశాలను పరిశీలించాలని తెలిపారు.

పుత్తూరు గంగజాతరకు మాజీ మంత్రి రోజాకు ఆహ్వానం

పుత్తూరురూరల్, ఆగస్టు 29 ప్రభాతవార్త: పుత్తూరు బజారు వీధిలో వెలసిన పిడికిలి గంగమ్మ, గంగజాతరకు మాజీ మంత్రి రోజాను ఆహ్వానించారు. సెప్టెంబరు 4వ తేదీ గంగజాతర నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో గంగజాతర కమిటీ వారు ఆహ్వాన పత్రికను అందించారు.

తెలుగుప్రజల సమిష్టికృషితో తెలుగుభాషకు పూర్వవైభవం

-ఎస్వీయూలో తెలుగుభాషా దినోత్సవం

తిరుపతి,ఆగస్ట్ 29ప్రభాతవార్త: తెలుగుప్రజల సమిష్టి కృషితో తెలుగుభాషకు పూర్వవైభవం తీసుకురావాల్సిన అవసరం ఉందని ఎస్వీయూ ఇన్‌ఛార్జి ఉపకులపతి ఆచార్య అప్పారావు తెలిపారు. శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం డైరెక్టరేట్‌ఆఫ్ స్టూడెంట్ వెల్ఫేర్ కల్చరల్ అఫైర్స్ విభాగం ఆధ్వర్యంలో గురువారం తెలుగుభాషా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఇన్‌ఛార్జి ఉపకులపతి ఆచార్య అప్పారావు మాట్లాడుతూ వ్యావహారిక భాషోద్యమానికి మూలపరుషుడైన గిడుగు వెంకట రామ్మూర్తి జయంతిని తెలుగుభాషా దినోత్సవంగా జరుపుకోవడం తెలుగుభాషకు, తెలుగుప్రజలకు గర్వకారణమన్నారు. ప్రత్యేక అతిథిగా ఎస్వీయూ రిజిస్ట్రార్ ఆచార్య భూపతినాయుడు హాజరై తెలుగుభాషాభివృద్ధికి, పరిశోధనకు, ప్రచారానికి పరిరక్షణకు తొలినుండి ఎస్వీయూ పెద్దపీట వేస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. ఎస్వీయూలోని తెలుగువిభాగం, ఓఆర్ఐ,లింగిస్విస్ట్ విభాగాల్లో దాదాపు 564 పిహెచ్‌డిలు తెలుగులో అవార్డు కావడం చూస్తే మన విశ్వవిద్యాలయం తెలుగుభాషకు ఇస్తున్న ప్రాధాన్యత తెలుస్తోందన్నారు. తెలుగుభాషకు సంబంధించి 40వేల తాళపత్ర గ్రంథాల పరిరక్షణ, వాటిపై పరిశోధకులు ఎస్వీయూలోని ఓఆర్ఐ ఆధ్వర్యంలో జరుగుతుండటం శుభపరిణామమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారాలోకేశ్ తెలుగుభాషాభివృద్ధికి పెద్దపీట వేస్తూ భాషా పరిరక్షణ కోసం కృషి చేస్తున్నారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాళ్ళు ఆచార్య ఆర్‌విఎస్ సత్యనారాయణ, ఆచార్య పద్మనాభం, రచయిత రాసాని, ఆకాశవాణి సంచాలకుడు ఆకుల మల్లేశ్వరరావు, డైరెక్టర్ ఆఫ్ స్టూడెంట్ వెల్ఫేర్ కల్చరల్ అఫైర్స్ డైరెక్టర్ ఆచార్య బివి మురళీదర్,కో ఆర్డినేటర్ పత్తిపాటి వివేక్, డాక్టర్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు. తెలుగుభాషకు తమ మాతృభాష పట్ల అభిరుచి తగ్గిపోతోందని, ఈ పరిస్థితుల్లో మార్పు రావాలని వక్తలు ఆకాంక్షించారు.

అంతర్‌రాష్ట్ర దొంగల ముఠా అరెస్టు

- రూ.8.50 లక్షల విలువైన ఆభరణాలు స్వాధీనం

చిత్తూరు, ఆగస్టు 29 ప్రభాతవార్త:

చిత్తూరు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో కట్టమంచిలోని ఓ ఇంట్లో ఆగస్టు 15వ తేదీ దొంగతనానికి గురైన బంగారు, వెండి ఆభరణాలను చిత్తూరు వన్‌టౌన్ పోలీసులు గురువారం రికవరీ చేసి అంతర్ రాష్ట్ర దొంగల ముఠా సభ్యులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరించారు. చిత్తూరు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో గురువారం డిఎస్పి సాయినాథ్ వివరాలను వెల్లడిస్తూ కట్టమంచిలోని మునికృష్ణ అనే వ్యక్తి ఇంటికి తాళం వేసి వున్న సమయంలో దొంగలు ఇంటి తాళాలను పగులగొట్టి బంగారు, వెండి నగలను దొంగలించుకెళ్ళిపోయారు. ఈ మేరకు ఇంటి యాజమాని మునికృష్ణ వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. మునికృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ఇన్స్‌పెక్టర్ జయరామయ్య ఎస్పీ మణికంఠ చందోలు పర్యవేక్షణలో మేరకు డిఎస్పీ సాయినాథ్ ఆధ్వర్యంలో దర్యాప్తు ముమ్మరం చేశారు. ఇన్స్‌పెక్టర్ జయరామయ్య ఎస్ఐ సి.లక్ష్మీకాంత్, ఇతర సిబ్బంది బృందాలుగా ఏర్పడి ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, హర్యానా రాష్ట్రాల్లో ముమ్మరంగా గాలించారు. ఉత్తరప్రదేశ్, ఢిల్లీకి చెందిన ఇద్దరు దొంగలు కట్టమంచిలోని మునికృష్ణ ఇంటికి తాళాలు పగులగొట్టి ఇంట్లోని బంగారు, వెండి ఆభరణాలను దొంగలించుకుని వెళ్ళినట్లు దర్యాప్తులో తేలింది. ఉత్తరప్రదేశ్ రాష్ట్రం సాంబల్ జిల్లా, చాందుసీ మండలంకు చెందిన నసీంషాబీ(25), పాత ఢిల్లీ ముస్తఫాబాద్‌కు చెందిన జన్‌షీర్ పఠాన్(35)లను పట్టుకుని అరెస్టు చేసి వారి నుండి రూ.8.50 లక్షల విలువైన బంగారు, వెండి నగలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులోని మరో నిందితుడి కోసం పోలీసులు గాలిస్తున్నారు. పట్టుబడిన నిందితులను విచారించగా తాళం వేసి ఇళ్ళను టార్గెట్‌గా చేసి తాము దొంగతనాలకు పాల్పడుతామని అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. వేగంగా దర్యాప్తు పూర్తి చేసి నిందితులను అరెస్టు చేసిన ఇన్స్‌పెక్టర్ జయరామయ్య, ఎస్ఐ లక్ష్మీకాంత్, సిబ్బందిని ఎస్పీ మణికంఠ చందోలు, డిఎస్పీ సాయినాథ్‌లు ప్రత్యేకంగా అభినందించారు.

రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేశా

మాజీ మంత్రి ఆర్.కె.రోజా

పుత్తూరు, ఆగస్టు 29 ప్రభాతవార్త :

రాజకీయాలకు అతీతంగా నగరి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశానని పర్యాటక శాఖ మాజీ మంత్రి ఆర్.కె. రోజా తెలిపారు. గురువారం పుత్తూరు బలిజ సంఘం నాయకులు ఆమెను బలిజ సంఘం భవన సందర్శనకు ఆహ్వానించి, ఘనంగా సత్కరించారు. శాలువాలు, గజమాలతో పలువురు సంఘ సభ్యులు రోజాను సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బలిజ సంఘం భవన నిర్మాణానికి తాను భూమి పూజ చేశానని, ఎన్నికల కోడ్ రావడం వల్ల శ్రీకృష్ణదేవరాయల విగ్రహం ఏర్పాటు చేయలేకపోయామని తెలిపారు. మునిసిపల్ వైస్ ఛైర్మన్ డి.జయప్రకాశ్ (చిట్టి) మాట్లాడుతూ పుత్తూరులో అసాధ్యమనుకున్న బలిజ సంఘం భవన నిర్మాణం రోజా వల్లే సాధ్యమైందని తెలిపారు. చిత్తూరు జిల్లాలోనే బలిజ సంఘానికి ప్రత్యేకంగా భవనాలు లేవని, పుత్తూరులో మంత్రిగా వున్నపుడు రోజా సహకారంతో పాటు సంఘం పెద్దలు అవిశ్రాంత కృషి వల్ల ఒక మంచి భవనం నిర్మించుకున్నామని వివరించారు. పుత్తూరులో గణనీయమైన సంఖ్యలో వున్నప్పటికీ గతంలో ఎపుడూ బలిజ కులస్థులకు రాజకీయంగా ప్రాధాన్యత లభించలేదని, మొదటిసారి రోజా బలిజ కులస్థులకు కౌన్సిలర్లుగా టిక్కెట్లు ఇవ్వడమే కాకుండా మునిసిపల్ వైస్ ఛైర్మన్ పదవి కూడా ఇచ్చారని తెలిపారు. మునిసిపల్ ఛైర్మన్ ఆనంగి హరి మాట్లాడుతూ మంత్రిగా రోజా హయాంలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి గతంలో ఎపుడూ జరగలేదన్నారు. సమావేశంలో సంఘం నాయకులు రాజేంద్ర, కొడగంటి రమేష్, గోపిరాయల్, మునెయ్య, చక్రపాణి, సత్య, వైస్‌ఛైర్మన్ శంకర్, కౌన్సిలర్ భానుమతి తదితరులు పాల్గొన్నారు.

రూ.250కోట్లతో మోడల్ మున్సిపాలిటీగా కుప్పం

- ఎమ్మెల్సీ, సమన్వయకమిటీ ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్

కుప్పంరూరల్, ఆగస్టు 29 ప్రభాతవార్త

కుప్పం మున్సిపాలిటీని 250 కోట్ల రూపాయలతో మోడల్ మున్సిపాలిటీగా మార్చేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు ఎమ్మెల్సీ, సమన్వయ కమిటీ ఛైర్మన్, మున్సిపల్ ఎక్స్ అఫిషియో సభ్యులు డా॥ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. గురువారం మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్ అధ్యక్షతన కుప్పం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం కుప్పం మండల కార్యాలయంలో జరిగింది. ఈసందర్భంగా ఎమ్మెల్సీ డా॥కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా కుప్పం మున్సిపాలిటీని అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు.కుప్పాన్ని ఆదర్శ నియోజకవర్గం చేయడమే సిఎం చంద్రబాబునాయుడు లక్ష్యమన్నారు. కుప్పంలో 1200ఎకరాల్లో ఎయిర్‌పోర్టు నిర్మాణం, రెండు వేల ఎకరాల్లో సెజ్, మెగాఫుడ్‌పార్క్, ఎలక్ట్రానిక్ హబ్ తదితరాల ఏర్పాటుకు భూసేకరణకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారన్నారు. కుప్పం మున్సిపాలిటీ పరిధిలో రోడ్ల విస్తరణ, పార్కుల అభివృద్ధి, అండర్ గ్రౌండ్ డ్రైనేజీల నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందన్నారు. మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్ మాట్లాడుతూ సిఎం చంద్రబాబునాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం మున్సిపాలిటీకి 250కోట్ల నిధులు కేటాయించడం హర్షణీయమన్నారు. అనంతరం మున్సిపల్ అభివృద్ధికోసం రూపొందించిన అజెండాలోని అరవై అంశాలకు సంబంధించి కౌన్సిల్ ఆమోదం తెలిపింది. సమావేశంలో కమీషనర్ శ్రీనివాసరావు, రెండో వైస్ ఛైర్మన్ హఫీజ్, కౌన్సిలర్లు జిమ్‌దాము, సోమశేఖర్, జాకీర్, సెల్వరాజ్, సురేష్, వేలు, జగన్ తదితరులు పాల్గొన్నారు.

కారు దగ్ధం - తప్పిన ప్రమాదం

ఏర్పేడు, ఆగస్టు 29 ప్రభాతవార్త; వేగంగా వెళుతున్న కారులో ఏవో శబ్దాలు వస్తుండటంతో కారు నడుపుతున్న వ్యక్తికి అనుమానం వచ్చి కారును రోడ్డు ప్రక్కన పార్కు చేసి ఆవ్యక్తి క్రిందకు దిగేలోపే కారు నుంచి బలమైన మంటలు వ్యాపించి తృటిలో ప్రమాదం తప్పిన సంఘటన మండలంలోని పూతలపట్టు-నాయుపేట హైవే రహదారిలోని గోపాలపురం గ్రామం వద్ద గురువారం ఉదయం 10.30గంటలకు చోటు చేసుకుంది. ఏర్పేడు సిఐ యస్. జయచంద్ర కథనం మేరకు తిరుపతి పట్టణానికి చెందిన రాజారెడ్డి సొంత పనుల నిమిత్తం శ్రీకాళహస్తికి వెళ్లేందుకు అతనికి చెందిన్ ఏపి 03 సిబి 0283 నంబరు గల రెడ్ షిఫ్ట్ కారును అతను ఒక్కడే డ్రైవింగ్ చేసుకుంటూ వస్తుండగా బ్యాటరీ వైర్లు షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు వ్యాపించి కారు పూర్తిగా దగ్ధం అయ్యింది. కారు నడుపుతున్న వ్యక్తి సురక్షితంగా బయట పడ్డాడు, ఏర్పేడు పోలీసులు హెడ్ కానిస్టేబుల్ రమణ, మరో కానిస్టేబుల్ ఓ ప్రైవేట్ కంపెనీకి చెందిన వాటర్ ట్యాంకర్‌తో నీరు తెప్పించి మంటలు అదుపు చేశారు. రహదారిపై రక్షణ చర్యలు చేపట్టారు. కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు సిఐ యస్ జయచంద్ర తెలిపారు.

దక్షిణి గ్రామ పంచాయితీ కార్యాలయం

వేలం నోటీసు 28.08.2024

తిరుపతి జిల్లా, దక్షిణి మండలం, దక్షిణి గ్రామ పంచాయితికి చెందిన దుకాణ సముదాయములోని 5 రూములను తేది:01.09.2024 నుండి 31.08.2025వరకు ఒక సంవత్సరకాలం పాటు నెలవారి బాదుగ వంతున ఏజుకు ఇచ్చుటకు బహిరంగ వేలం తేది:31.08.2024 నిర్వహించబడును. వేలం పాటలో పాల్గొనవలసిన వారు రూమ్ ఒకటికి గరిష్ట మద్దతు ధరలో 1/4 వంతున వేలం ధరావతు చెల్లించి పాటలో పాల్గొనవచ్చును. ఇతర వివరాలను పంచాయితి కార్యాలయం పని వేళలలో తెలుసుకొనవచ్చును. **గమనిక :** గ్రామ పంచాయితి 3 ముఖ్య ప్రదేశాలలో మరియు ప్రభుత్వ కార్యాలయాల్లో అంటించుట ద్వారా ప్రకటించబడినది.

సం/- పంచాయతి కార్యదర్శి, దక్షిణి గ్రామ పంచాయతి

అక్షయపాత్రకు రూ.పదిలక్షలు విరాళం

- ఆర్వీటిబాబును అభినందించిన సిఎం

పుంగనూరు,ఆగస్టు 29 ప్రభాతవార్త

పుంగనూరు తెలుగుదేశం పార్టీ యువనాయకుడు ఆర్‌వీటి నగేష్‌బాబు బుధవారం రాత్రి విజయవాడలోని సిఎం కార్యాలయంలో సిఎం చంద్రబాబునాయుడును మర్యాద పూర్వకంగా కలసి, అన్నాక్యాంటీన్ల నిర్వహణ కోసం చేపట్టిన అక్షయపాత్ర పథకానికి ఆర్వీటిబాబు రూ.పదిలక్షలు విరాళంగా అందచేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆర్వీటిబాబును అభినందిస్తూ, మాజీ ఎంపి కెళవాతి రామకృష్ణారెడ్డి కాలం నుంచీనే ఆర్వీటిబాబు కుటుంబం తెలుగుదేశంకు పూర్తి మద్దతుదారులుగా ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. ఆర్వీటిబాబు లాంటి ఔత్సాహికవేత్తలు ముందుకు రావాలన్నారు. పరిశ్రమలు లేక నిరుద్యోగులు కర్నాటకకు వెడుతున్నారని, స్థానికంగా లభించే వనరులను రాష్ట్రప్రపంచవ్యాప్తంగా చేర్చేందుకు పరిశ్రమల ఏర్పాటు వల్ల ఎంతో ఉపయోగం ఉంటుందని ఆర్వీటిబాబు సూచించడంతో ముఖ్యమంత్రి సానుకూలత వ్యక్తం చేసినట్లు తెలిసింది. ముఖ్యమంత్రి మాట్లాడుతూ పుంగ నూరు నుంచి ఉన్నత అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజలను ఆదుకుంటా మన్నారు. అస్తవ్యస్తంగా తయారైన రాష్ట్రపరిస్థితిని చక్కదిద్దిన తరువాత ఒక్కొక్క సమస్యను పరిష్కరిస్తామని ఆయన ఆర్వీటి బాబుతో పేర్కొన్నారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో రాష్ట్రతెలుగుదేశంపార్టీ యువజన తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు శ్రీరాంచినబాబు,జిల్లా కార్యదర్శి యాలగిరిదొరస్వామి,నాయకులు దద్దాల సురేష్,పి.రమేష్‌లు ఉన్నారు.

దర్శన టిక్కెట్ భక్తులకు ఉచిత లడ్డూతోబాటు అదనపు లడ్డూలు

టోకెన్ లేకున్నా ఆధార్‌కార్డుపై 2 లడ్డూలు కొనుక్కోవచ్చు -టిటిడి అదనపు ఈఓ

తిరుమల,ఆగస్ట్ 29ప్రభాతవార్తప్రతినిధి: లడ్డూల దళారుల పేరుతో భక్తులను మోసగిస్తున్నారని గ్రహించిన టిటిడి అధికారులు లడ్డూల విక్రయాల్లో మార్పులుచేశారు. స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులు దర్శన టోకెన్, టిక్కెట్‌పై ఒక ఉచిత లడ్డూ అందుకునే విధానం అమలవుతోంది. అదనపు లడ్డూలు కోసం ఒక్కోలడ్డూ 50రూపాయలు లెక్కన పొందుతున్నారు. రద్దీని బట్టి ఒక్కో భక్తునికి 4నుండి 6లడ్డూలు కొనుగోలుచేసేలా చూస్తారు. ఎటువంటి దర్శన టిక్కెట్లు ,టోకెన్లు లేకున్నా సామాన్యభక్తులకు ఆధార్‌కార్డుపై ఒకరికి 2లడ్డూలు అందుకునే వెసలుబాటు కల్పించామని టిటిడి అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు : కలెక్టర్

కుప్పం, ఆగస్టు 29 ప్రభాతవార్త

కుప్పం నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం స్థానిక మండల కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రజలు వివిధ సమస్యలపై 257వినతిపత్రాలను జిల్లా కలెక్టర్‌కు అందజేశారు. వీటిలో అత్యధికంగా రెవెన్యూకు సంబంధించి 151, సర్వేకు సంబంధించి 31, హౌసింగ్ 22 ఫిర్యాదులు అందాయి. ఈసందర్భంగా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు చొరవ చూపాలన్నారు. కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ,సమన్వయకమిటీ ఛైర్మన్ డా॥కంచర్ల శ్రీకాంత్, జాయి ంట్ కలెక్టర్ విద్యాధరి, జిల్లా అటవీ అధికారి చైతన్యకుమార్‌రెడ్డి, ఆర్డీఒ శ్రీనివాసులు రాజు, డిఎస్పీ పార్థసారథి, కమీషనర్ శ్రీనివాసరావు, తెదేపా ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం, రాష్ట్ర నేత డా॥ సురేష్‌బాబు, అధికారులు, పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.